
# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 263 | పేజీలు 15 | వెల 4/- | ఆదివారం 21 సెప్టెంబర్ 2025

# ప్లాస్టిక్‌కు గుడ్‌బై

## పరిశుభ్ర ఏపీకు శుభారంభం: సీఎం చంద్రబాబు

- 2026 నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు వీడ్కోలు
- పరిశుభ్రతతో పాటు ప్రజాస్వామ్యానికి రక్షణ
- చెత్తనే కాదు..చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తాం
- పల్నాడుకు నీరు, ప్రజలకు న్యాయం కల్పిస్తాం
- మాచర్ల అభివృద్ధికి రూ.50 కోట్ల మంజూరు
- వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లతో చెత్త నుంచి సంపద
- ప్రతి ఇంటికీ తాగునీరు - జలజీవన్ మిషన్ వేగం
- పరిశుభ్రత కోసం ప్రజలందరూ భాగస్వాములు కావాలి
- పారిశుద్ధ్య కార్మికుల భద్రతకు ప్రత్యేక పథకాలు
- పచ్చదనంతో కూడిన పరిశుభ్ర రాష్ట్రం మన లక్ష్యం
- కారంపూడి పలనాటి వీరారాధన ఉత్సవాలు ప్రభుత్వమే నిర్వహిస్తుంది
- మాచర్లలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

"సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత ఏపీ" అనే ఉద్యమం ద్వారా 2026 నాటికి రాష్ట్రాన్ని ప్లాస్టిక్ భూతం నుండి విముక్తి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారు. పరిశుభ్రత మాటలో కాదు.. చేతల్లోనూ కనిపించాలి అన్న నమ్మకంతో, చెత్త రాజకీయాలు, చెత్త పరిపాలన రెండింటినీ క్లీన్ చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మాచర్లలో నిర్వహించిన "స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. ఈ ఉద్యమం పర్యావరణ శుభ్రతే కాదు-ప్రజాస్వామ్య పునరుజ్జీవనానికి కూడా నాంది కాబోతుంది."

## శ్రీవారి పరకామణి వేనుక వైసీపీ గజదొంగల హస్తం



- ◆ వంద కోట్ల దొంగతనానికి తాడేపల్లి మద్దతా?
- ◆ నాటి టీటీడీ చైర్మన్ భూమన చౌకబారు పాత్ర బయటపడ్డదా?
- ◆ లడ్డూ కల్తీ, దర్శనాల అమ్మకం.. శ్రీవారికి వైసీపీ అపచారం!
- ◆ పరకామణి వీడియోలు లీక్..!
- ◆ ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్

*"తిరుమల శ్రీవారి పుణ్యభూమికూ వైసీపీ గజదొంగల దాహం తీరలేదు! వంద కోట్ల పరకామణి దోపిడీ వెనుక తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలే ఉన్నాయని మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆరోపణలు చేశారు. అవినీతి, అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన జగన్ పాలనలో మాఫియా ముఠాలు అంతరాత్మకంగా ప్రవేశించాయని విమర్శించారు. ప్రజల ఆస్తులకే కాదు, భక్తుల విశ్వాసానికీ తాకట్టు పెట్టిన ఈ పాలన పతనదశలో ఉందని, శ్రీవారి సొమ్ము దోచిన పాపానికి న్యాయమే శిక్షగా మారుతుందని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు."*

## పల్నాడులో రక్తం కాదు.. నీళ్లు పారాలి



- ❑ మాచర్లకు ప్రజాస్వామ్య స్వాతంత్ర్యం
- ❑ కార్యకర్తల త్యాగంతో గెలిచిన జెండా
- ❑ అభివృద్ధే మా రాజకీయ దిశ
- ❑ రౌడీయిజానికి ఇక చోటు లేదు
- ❑ పల్నాడు కోసం శాశ్వత శాంతి
- ❑ నీటి ప్రాజెక్టులే మా పోరాటం
- ❑ కార్యకర్తలే మా బలం.. మా గౌరవం: సీఎం చంద్రబాబు

## ఎంజేపీలో పదోన్నతుల పండుగ

- ❑ ఏళ్ల తరబడి నిరీక్షణకు తెర.. ఉద్యోగుల్లో ఆనందం
- ❑ మంత్రి సవిత జోక్యం.. పదోన్నతుల ఫైలుకు కదలిక
- ❑ 30 మందికి పదోన్నతులు.. ఉత్తర్వులు జారీ
- ❑ 16 మందికి పీజీటీ, 14 మందికి ప్రిన్సిపాల్ పదోన్నతులు
- ❑ ఎంజేపీ గురుకులాల్లో సంక్షోభానికి ముగింపు సంకేతం
- ❑ ఉద్యోగుల న్యాయమైన ఎదురుచూపులకు న్యాయం తీరింది
- ❑ సీఎం చంద్రబాబు, మంత్రి సవితకు ఉద్యోగుల కృతజ్ఞతలు

## పేదల ఆరోగ్య భద్రతే ప్రథమ లక్ష్యం

- ప్రతి పేదవాడికి వైద్య సేవల భరోసా
- నూజివీడులో 6 కోట్ల రూపాయలు సీఎంఆర్ఎఫ్ కింద అందించాం
- త్వరలో 15 నుండి 20 కోట్ల రూపాయలు అందించనున్న ప్రభుత్వం
- వైద్య కళాశాలల్లో ప్రవేశాలు నిబంధనల ప్రకారమే
- పేదల చెంతకు ప్రభుత్వ సహాయం చేరేలా కృషి
- అన్యాయం లేకుండా, అందరికీ న్యాయం అందేలా చర్యలు
- సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యం
- నూజివీడుకు కొత్త స్టేడియాలు, అభివృద్ధి పనులు వేగంగా
- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి కొలుసు పార్థసారథి



# ప్లాస్టిక్‌కు గుడ్‌బై

## - పరిశుభ్ర ఏపీకు శుభారంభం: సీఎం చంద్రబాబు

- 2026 నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు వీడ్కోలు
- పరిశుభ్రతతో పాటు ప్రజాస్వామ్యానికి రక్షణ
- చెత్తనే కాదు..చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తాం
- పల్నాడుకు నీరు, ప్రజలకు న్యాయం కల్పిస్తాం
- మాచర్ల అభివృద్ధికి రూ.50 కోట్ల మంజూరు
- వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లతో చెత్త నుంచి సంపద
- ప్రతి ఇంటికీ తాగునీరు - జలజీవన్ మిషన్ వేగం
- పరిశుభ్రత కోసం ప్రజలందరూ భాగస్వాములు కావాలి
- పారిశుధ్య కార్మికుల భద్రతకు ప్రత్యేక పథకాలు
- పచ్చదనంతో కూడిన పరిశుభ్ర రాష్ట్రం మన లక్ష్యం
- కారంపూడి పలనాటి వీరారాధన ఉత్సవాలు ప్రభుత్వమే నిర్వహిస్తుంది
- మాచర్లలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

**మాచర్ల, సెప్టెంబర్ 20(ఎల్లో సింగం):** రాష్ట్రం నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు కాలుష్య రహితంగా మార్చేందుకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ ఏపీ ఉద్యమం చేపట్టినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ ఉద్యమం ద్వారా 2026 జూన్ నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా మారుస్తామని ఆయన వెల్లడించారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మాచర్లలో స్థానిక చెరువు వద్ద పేరుకుపోయిన చెత్త తొలగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. చెరువు గట్టు, పరిసర ప్రాంతాల్లో బహిరంగంగా ఉన్న చెత్తను, గట్టు వద్ద పేరుకుపోయిన వ్యర్ధాలను మున్సిపల్ కార్మికులతో కలిసి సీఎం తొలగించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సీఎం సందర్శించారు. సఫాయి కార్మికులు, వైద్య సిబ్బందితో ముఖ్యమంత్రి సంభాషించారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.52 కోట్ల విలువైన చెక్కును అందించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు.

### కూటమి వచ్చాకే మాచర్లకు స్వాతంత్ర్యం

రాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. ప్రజలు అధికారం ఇచ్చింది మంచి పాలన అందించడానికే కానీ ప్రజలపై దాడులు చేయడానికి కాదని అన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. చెత్తనే కాదు ..చెత్త రాజకీయాలను కూడా క్లీన్ చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనిపై సీఎం మాట్లాడుతూ.. మాచర్ల ప్రజల ముఖాల్లో ఆనందాన్ని చూస్తున్నాను. ఈ ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నాను. నాలాంటి వారే గత ప్రభుత్వంలో మాచర్లకు రాలేక పోయామంటే సామాన్యుల పరిస్థితి ఏంటి. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారని మిమ్మల్ని చూస్తుంటే అర్థం అవుతోంది. రాజీవ్ గాంధీ హత్య జరిగినప్పుడు మాచర్లలో రౌడీలు, ముఠా నేతలు స్థానిక ప్రజల ఆస్తులను ధ్వంసం చేశారు. ఎన్నో ఏళ్లుగా మాచర్లలో ప్రజాస్వామ్యం లేదు. ఎన్నికలు లేవు. గత ప్రభుత్వంలో నేను మాచర్ల రాకుండా నా ఇంటికి తాళ్లు కట్టారు. ఆ తాళ్లతో వాళ్లు ఉరితాళ్లు వేసుకున్నారు. మాచర్ల మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ నేతలపై దాడి చేశారు. సీమలో ముఠా రాజకీయాలు లేకుండా చేశాను. పల్నాడులో రౌడీయిజం చేస్తే చూస్తూ ఊరుకోను. ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి. ప్రజా ప్రతినిధులు, ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడాలి ..విద్రోహ శక్తులుగా మారకూడదు". అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

### చెత్తనే కాదు...చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తా

"స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'కోసం పల్నాడుకు వచ్చాను. స్ఛచ్ఛాంధ్ర అంటే చెత్తను తొలగించి రాష్ట్రాన్ని పరిశు భ్రంగా చేయడం. గత ప్రభుత్వం లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసి పోయింది. చెత్తపైనా పన్ను వేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పన్నుతో పాటు వారు వదిలివెళ్లిన చెత్తనూ తొలగించాం. రోడ్లపై చెత్తతో పాటు చెత్త రాజకీయాలను క్లీన్ చేస్తాం. ప్రజాగ్రహం ఎలా ఉంటుందో ఎన్నికల్లో చూశాం. 33 వేలకు పైగా మెజారిటీతో మాచర్ల చరిత్రలో లేని విధంగా జూలకంటి బ్రహ్మారెడ్డిని ప్రజలు గెలిపించారు. మాచర్ల పేరు వినగానే నాకు తోట చంద్రయ్య, జాలయ్య, నంబూరి శేషగిరిరావు లాంటి ప్రజాస్వామ్య వీరులు గుర్తొస్తారు. కత్తి మెడపై పెట్టినా కూడా జై చంద్రబాబు అంటూ చంద్రయ్య ప్రాణాలు వదిలాడు. జాలయ్యను అతి కిరాతంగా హతమార్చారు. ప్రజాస్వామ్యం కోసం నంబూరి శేషగిరిరావు పోరాడారు. వారందరికీ నిండు మనసుతో నివాళులు అర్పిస్తున్నాను". అని సీఎం చంద్రబాబు అన్నారు.

### వరికపుడిశెలను పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది

పల్నాడు జీవనాడి, 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 1 లక్ష మందికి తాగునీరు అందించే వరికపుడిశెలను పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎం మాట్లాడుతూ "ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుడితే వాటిని పూర్తి చేసే అవకాశం భగవంతుడు నాకిచ్చాడు. వరికపుడిశెల మొదటి దశలో 1.54 టీఎంసీలు, రెండో దశలో 6.32 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చు. పోలవరం పనులు నేను 74 శాతం పూర్తిచేస్తే గత ఐదేళ్లలో ఒక వ్యక్తి వచ్చి దానిని ధ్వంసం చేశాడు. ప్రజా వేదికతో కూల్చివేత మొదలు పెట్టి పోలవరం డయా ఫ్రాంవాల్ కొట్టుకు పోయేలా చేశారు. మేం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే 2020 నాటికే పోలవరం పూర్తి అయ్యేది. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక పనులు వేగవవంతం అయ్యాయి. 2027 నాటికి పోలవరం పూర్తిచేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళను సంతరించుకున్నాయి. శ్రీకాకుళంలో ఉన్న వంశధారను, గోదావరి, కృష్ణా, రాయలసీమలో పెన్నా నదిని అనుసంధానిస్తాం. ఇప్పటికే గోదావరి కృష్ణా నదిని అనుసంధానించాం. త్వరలోనే గోదావరి వంశధారను అనుసంధానం చేసి పెన్నాను కూడా కలుపుతాం. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందించే బాధ్యత నేను తీసుకుంటాను." అని సీఎం అన్నారు.

### ప్రభుత్వం తరపున కారంపూడి పలనాటి వీరారాధన ఉత్సవాలు

మాచర్లను మోడల్ మున్సిపాలిటీగా తయారుచేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. మాచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 50 కోట్లను అదనంగా మంజూరు చేస్తున్నట్టు సీఎం ప్రకటించారు. ప్రస్తుతం పల్నాడు జిల్లా తలసరి ఆదాయంలో తక్కువగా ఉందని అన్నారు. జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి నీరు అందిస్తామని అన్నారు. కారంపొడి పలనాటి వీరారాధన ఉత్సవాలను ప్రభుత్వం తరపున నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అలాగే మిర్చి రైతుల విజ్ఞప్తి మేరకు మిర్చి బోర్డు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని అన్నారు.

### స్వచ్ఛాంధ్ర- పచ్చదనం పెంపులో అంతా భాగస్వాములు కావాలి

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఫ్రీ నినాదాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. మున్సిపల్ శాఖ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి పరిశుభ్రమైన నగరాలు, గ్రామీణ ప్రాంతాల కోసం పనిచేస్తున్నారని అన్నారు. అక్టోబర్ 2 కంటే ముందుగానే గత పాలకులు వదిలేసి వెళ్లిన 85 లక్షల టన్నుల చెత్తను 100 శాతం క్లియర్ చేశాం. ఈ లక్ష్య సాధనలో సమర్థవంతంగా పనిచేసిన శానిటేషన్ కార్మికులకు, మునిసిపల్ శాఖ ఉద్యోగులు, అధికారులు, ఆ శాఖ మంత్రి నారాయణకు అభినందనలు. సర్క్యులర్ ఎకానమీలో భాగంగా చెత్త నుంచి సంపద సృష్టిస్తూనే.. ప్రజలు ఇచ్చే చెత్తకు నిత్యావసరాలు ఇస్తూ డబ్బులు ఆదా చేస్తున్నాం. చెత్త నుంచి కరెంటు, కాంపోస్టు తయారు చేస్తున్నాం. కొంత చెత్తను రీ సైక్లింగ్ కు పంపిస్తున్నాం. అలాగే డోర్ టు డోర్ కలెక్షన్ కోసం ఎలక్ట్రిక్ వాహనాలు ప్రవేశపెడుతున్నాం. ఇప్పటికే విశాఖ, గుంటూరులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయి. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలి. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవా ప్రచారం నిర్వహిస్తున్నాం. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం కోసం సఫై మిత్ర సురక్షిత శిబిరాలు, అలాగే సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. పట్టణ పారిశుధ్య కార్మికులకు బీమా పథకాన్ని ప్రారంభించాం. 16 విభాగాల్లో 52 రాష్ట్ర స్థాయి, 1,421 జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రదానం చేస్తున్నాం. అక్టోబర్ 2న సఫాయి మిత్రలు, శానిటేషన్ వర్కర్లు, అగ్రస్థానంలో నిలిచిన మున్సిపాలిటీలు స్వచ్ఛ వాలంటీర్లను జిల్లాల కలెక్టర్లు సత్కరించాలి. పచ్చదనం పెంపులో ప్రతీ పౌరుడు భాగస్వామి కావాలి. అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

### పేదలకు లబ్ది కలిగేలా నిర్ణయాలు

సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు సూపర్ హిట్ చేశారని సీఎం అన్నారు. తల్లికి వందనం ద్వారా రూ.10 వేల కోట్లు తల్లుల ఖాతాలో వేశామన్నారు. స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. దీపం పథకం ద్వారా మహిళలకు ఏడాదికి 3 సిలెండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు అందిస్తున్నామని తొలివిడతగా రైతుల ఖాతాల్లో రూ.7 వేల చొప్పున రూ.3173 కోట్లు జమ చేశామన్నారు. అత్యంత పారదర్శకంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. ఏడాదిన్నరలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని..9 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు అందించబోతున్నామని తెలిపారు. ప్రజలందరికీ లబ్ది కలిగించేలా జీఎస్టీ సంస్కరణలు వచ్చాయని సీఎం అన్నారు. 99 రకాల వస్తువులు 5 శాతం స్లాబ్ లోకి వచ్చాయని తద్వారా ధరలు తగ్గుతాయని ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాల ధరలు దిగివస్తాయని వెల్లడించారు. అనంతరం పీ 4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులు, బంగారు కుటుంబాలతో సీఎం ప్రత్యేకంగా మాట్లాడారు.

# పల్నాడులో రక్తం కాదు.. నీళ్లు పారాలి

- మాచర్లకు ప్రజాస్వామ్య స్వాతంత్ర్యం
- కార్యకర్తల త్యాగంతో గెలిచిన జెండా
- అభివృద్ధే మా రాజకీయ దిశ
- రౌడీయిజానికి ఇక చోటు లేదు
- పల్నాడు కోసం శాశ్వత శాంతి
- నీటి ప్రాజెక్టులే మా పోరాటం
- కార్యకర్తలే మా బలం.. మా గౌరవంద
- కార్యకర్తల సమీక్ష సమావేశంలో సీఎం చంద్రబాబు








**అమరావతి, సెప్టెంబరు 20(ఎల్లో సింగం):**
మాచర్ల నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాచర్ల కార్యకర్తలు ఎన్నో త్యాగాలు చేసి, రౌడీయిజాన్ని ఎదుర్కొని, ప్రజాస్వామ్య పోరాటానికి ప్రాణం పెట్టారని ప్రశంసించారు. ఇరవై ఏళ్ల తర్వాత మాచర్లలో మళ్లీ టీడీపీ జెండా ఎగరడంలో కార్యకర్తల ధైర్యమే పెద్ద విజయమని ఆయన అన్నారు.

చంద్రబాబు మాట్లాడుతూ, గతంలో మాచర్లలో ప్రజాస్వామ్యం ముసుగులో రౌడీయిజం, హత్యా రాజకీయాలు నడిచాయని, కానీ ఈసారి జరిగే మార్పు శాశ్వతమవుతుందన్నారు. "ఒకవైపు బ్రహ్మానంద రెడ్డి, మరోవైపు లావు కృష్ణదేవరాయలు ఉండటం మాచర్లకు గొప్ప బలం" అని పేర్కొన్నారు. ఒకరు ఉత్సాహంతో ముందుకు సాగితే, ఇంకొకరు చక్కని ప్రణాళికతో ముందుకు నడిపించగలరన్న విశ్వాసం వ్యక్తం చేశారు.

గతంలో కొందరు మాచర్ల ప్రజాస్వామ్యాన్ని బంధించడానికి నన్ను అడ్డుకున్నప్పుడు, నా ఇంటికి తాళాలు వేసిన వారే ఇప్పుడు ప్రజల తీర్పుతో మూగబోయారని గుర్తుచేశారు. ప్రజల ఆత్మవిశ్వాసంతో ఈ ప్రాంతానికి తిరిగి స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు.

ఇకపై మాచర్లలో హత్యకు ప్రతీకారంగా హత్యలు జరగకుండా, వారిని రాజకీయంగా సమాధి చేయాలన్నదే లక్ష్యమని చెప్పారు. పాలనలో శాంతి, భద్రతలు తొలగిపోతే ప్రజలకు నష్టమేనని, రౌడీయిజానికి ఇక ఈ నియోజకవర్గంలో స్థానం లేదని హెచ్చరించారు. కార్యకర్తలు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రాజకీయాలను పరిశుభ్రంగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

పల్నాడు అభివృద్ధి కోసం తాము పెద్ద ఎత్తున ప్రాజెక్టులను చేపట్టుతున్నట్లు వివరించారు. జల్ జీవన్ మిషన్, అమృత్ వంటి పథకాల ద్వారా ఇంటింటికీ నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తి చేసి, సాగు నీరు అందించే బాధ్యత కూడా తమదేనని చెప్పారు. అలాగే మిర్చి రైతుల కోసం మిర్చిబోర్డు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

మాచర్ల అభివృద్ధికి రూ. 50 కోట్లు కేటాయించామని, ఇది ఇంకా శుభారంభం మాత్రమేనని చెప్పారు. టీడీపీ కార్యకర్తల సంక్షేమం కోసం బీమా పథకం మొదలుపెట్టిన ఏకైక పార్టీ తమదేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వం వారి పైన రుద్దిన బాధలను తాను మరచిపోనని, ప్రతి కార్యకర్తకు గౌరవం లభించేలా పదవులతో సత్కరిస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు కారంపూడి పల్నాటి వీరారాధన ఉత్సవాలను ప్రభుత్వం తరపున నిర్వహించేందుకు ఇప్పటికే అధికారులను ఆదేశించామని తెలిపారు. ఈ యాత్ర ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి దారితీసే శుభసూచకమవుతుందని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## ఎంజేపీలో పదోన్నతుల పండుగ

- ఏళ్ల తరబడి నిరీక్షణకు తెర.. ఉద్యోగుల్లో ఆనందం
- మంత్రి సవిత జోక్యం.. పదోన్నతుల పైలుకు కదలిక
- 30 మందికి పదోన్నతులు.. ఉత్తర్వులు జారీ
- 16 మందికి పీజీటీ, 14 మందికి ప్రిన్సిపాల్ పదోన్నతులు
- ఎంజేపీ గురుకులాల్లో సంక్షోభానికి ముగింపు సంకేతం
- ఉద్యోగుల న్యాయమైన ఎదురుచూపులకు న్యాయం తీరింది
- సీఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు ఉద్యోగుల కృతజ్ఞతలు

**అమరావతి, సెప్టెంబర్, 20(ఎల్లో సింగం) :**



రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత జోక్యంతో ఎట్టకేలకు ఎంజేపీ గురుకులాల్లో పదోన్నతుల సందడి నెలకొంది. 30 మందికి పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల జారీ చేసింది. గత కొన్నేళ్ల నుంచి ఎంజేపీలో పదోన్నతులు లేకపోవడంతో సిబ్బంది తీవ్ర నిరాశ నిష్పృహాల్లో కూరుకుపోయారు. ఈ నేపథ్యంలో మంత్రి సవిత దృష్టికి ప్రమోషన్ల విషయమై అధికారులు తీసుకొచ్చారు. సాధ్యా సాధ్యాలను పరిగణలోకి తీసుకుని తక్షణమే పదోన్నతులకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. దీంతో ఎన్నో ఏళ్ల నుంచి మరుగునపడిన పదోన్నతుల ఫైల్ కు కదలిక వచ్చింది. టీజీటీగా పనిచేస్తున్న 16 మందికి పీజీటీలుగా ప్రమోషన్ కల్పించారు. పీజీటీలుగా పని చేస్తున్న 14 మందికి ప్రిన్సిపాళ్లుగా పదోన్నతులు కల్పించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ఎంజేపీలో ప్రమోషన్ల సందడి నెలకొంది. ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న పదోన్నతులు రావడంపై 30 మంది టీజీటీ, పీజీటీ ఉద్యోగుల్లో ఆనందం నెలకొంది. మంత్రి సవితకు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీవారి పరకామణి వేనుక

# వైసీపీ గజదొంగల హస్తం

- వంద కోట్ల దొంగతనానికి తాడేపల్లి మద్దతా?
- నాటి టీటీడీ చైర్మన్ భూమన చౌకబారు పాత్ర బయటపడ్డదా?
- లడ్డూ కల్తీ, దర్శనాల అమ్మకం.. శ్రీవారికి వైసీపీ అపచారం!
- పరకామణి వీడియోలు లీక్..!



**అమరావతి, సెప్టెంబర్ 20 (ఎల్లో సింగం):**
జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ చేసారు జగన్. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్... చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదలలేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. కోట్ల సొత్తు కొల్లగొట్టారు. ఈ డబ్బు రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు పెట్టారు. ఇందులో వాటాలను తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు వందల కోట్లు రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు టిటిడి చైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతని మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి ప్రయత్నించారు.

అధికారం అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూని కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్ళవద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దు అని.. నాడు జగన్మోహన్ రెడ్డికి బతిమాలి చెప్పారు చంద్రబాబు.. అయినా వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామీ.. ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా.. ఏం జరుగుతుందో తెలిసినా జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారు. గుడి, గుడిలో హుండీని దోచేసిన పాపాల గత పాలకుడు జగన్ గ్యాంగ్ పాపం పండింది. పరకామణి వీడియోలు ఈరోజు బయటపడ్డాయి. రేపు నిందితులే వైసీపీ పాపాల చిట్టా విప్పబోతున్నారు.















# పేదల ఆరోగ్య భద్రతే ప్రథమ లక్ష్యం

## - మంత్రి పార్థసారధి

- ప్రతి పేదవాడికి వైద్య సేవల భరోసా
- నూజివీడులో 6 కోట్ల రూపాయలు సీఎంఆర్ఎఫ్ కింద అందించాం
- త్వరలో 15 నుండి 20 కోట్ల రూపాయలు అందించనున్న ప్రభుత్వం
- వైద్య కళాశాలల్లో ప్రవేశాలు నిబంధనల ప్రకారమే
- పేదల చెంతకు ప్రభుత్వ సహాయం చేరేలా కృషి
- అన్యాయం లేకుండా, అందరికీ న్యాయం అందేలా చర్యలు
- సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యం
- నూజివీడుకు కొత్త స్టేడియాలు, అభివృద్ధి పనులు వేగంగా
- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు/ఏలూరు, సెప్టెంబర్, 20(ఎల్లో సింగం) :** పేదప్రజల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. స్థానిక శ్రీనివాస సెంటర్ లో శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 122 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి కోటి రూపాయలు విలువైన చెక్కులను, 104 మంది కల్లుగీత కార్మికులకు కొత్త కార్డులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి మెరుగైన వైద్య సేవలందించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. నూజివీడు నియోజకవర్గంలో ఏ పేదవాడు తనకి అన్యాయం జరిగిందని బాధపడే పరిస్థితి రాకుండా వారిలో ధైర్యం నింపడమే తన లక్ష్యమన్నారు. సమాజంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, గౌరవింపబడేలా కృషి చేస్తున్నానన్నారు. గత 15 నెలల కాలంలో నూజివీడు నియోజకవర్గంలో పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 6 కోట్ల రూపాయలను అందించామని, వారి వైద్యం ఖర్చు, పేదరికాన్ని దృష్టిలో ఉంచుకుని ఒకొక్కరికి 2 లక్షల నుండి 8 లక్షల వరకు కూడా మంజూరు చేశామన్నారు.

మరో 15 నుండి 20 కోట్ల రూపాయలు అందిస్తామన్నారు. రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న వైద్య కళాశాలలు త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. వైద్యవిద్య పూర్తిచేసిన వైద్యవిద్యార్థులు అందుబాటులోకి వస్తే పేదప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలు పిపిపి విధానంలో చెప్పడం కారణంగా ఫీజులు, అడ్మిషన్ కోటా నిబంధనల ప్రకారమే జరుగుతుందని, దీంట్లో ఎటువంటి మార్పు ఉందన్నారు. నూజివీడు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, అధికవర్షాల కారణంగా దెబ్బతిన్న నిర్మాణాలను 27 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు చేపడుతున్నామని, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 25 కోట్ల రూపాయలతో డ్రైన్లు, సిసి రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. నూజివీడులో ఇన్డోర్ స్టేడియంను పునర్నిర్మిస్తున్నామని, అదేవిధంగా క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్ఎస్పి జలాలను నూజివీడు నియోజకవర్గానికి తీసుకువచ్చామన్నారు. నూజివీడు పట్టణంలో 65 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేశామని, మరో 5 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. జాతీయ స్థాయిలో సాగునీటి ప్రాజెక్టులపై సుప్రీం కోర్ట్‌లో కేసులున్నాయని, వాటిలో చింతలపూడి ఎత్తిపోతల పథకం నకు సంబందించి కేసులున్నాయన్నారు. కేవలం 76 కోట్ల రూపాయలు పెనాల్టీతో పరిష్కారమయ్యే అంశాన్ని, గత ప్రభుత్వ సమయంలో నిర్లక్ష్యం కారణంగా సుప్రీం కోర్ట్ లో కేసు నమోదు అయ్యిందన్నారు. నూజివీడు నియోజకవర్గాన్ని ఉమ్మడి కృష్ణ జిల్లాలో విలీనంపై మంత్రుల సబ్ కమిటీ అధ్యయనం చేస్తోందని, ఎవరూ ఎటువంటి ఆందోళన చెందవద్దన్నని, ఈ విషయంలో కొందరు రాజకీయ దురుద్దేశ్యంతో బురద చల్లుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, పట్టణ, మండల నాయకులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# అమ్మవారి సంబరాలకు సర్వం సిద్ధం

- దసరా ఉత్సవాలకు కనీసం 20 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా
- ఆ స్థాయిలోనే అన్నింటా పకడ్బందీ ఏర్పాట్లు
- 35 సెక్టార్లలో మూడు షిఫ్ట్‌ల్లో ప్రత్యేక బృందాలు
- 24శ%7 సేవలందించే కమాండ్ కంట్రోల్ కేంద్రం
- సాధారణ భక్తుల సౌకర్యార్థం రూ. 500 దర్శనాలు రద్దు
- ఏఐ టెక్నాలజీతో క్యూ లైన్లలో భక్తుల రద్దీపై నిరంతర పర్యవేక్షణ
- స్వీయ నియంత్రణతో సమష్టిగా ఉత్సవాలను విజయవంతం చేద్దాం
- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భద్రతా ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు

విజయవాడ, ఎల్లో సింగం

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే దసరా మహోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని.. కనీసం 20 లక్షల మంది భక్తులు ఈసారి ఉత్సవాలకు వచ్చే అవకాశముందని.. ఆస్థాయిలో ఏర్పాట్లు ఉన్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు తెలిపారు.దసరా మహోత్సవాలు–2025పై శనివారం కనకదుర్గమ్మ ఆలయం మహామండపం ఆరో అంతస్తులో కలెక్టర్ లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, ఈవో వీకే శీనానాయక్.. ఆలయ పండితులు, అధికారులతో కలిసి మీడియా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎంతమంచి భక్తులు వచ్చినా ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఈసారి ఏర్పాట్లు చేశామని.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఉపయోగించుకుంటూ సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ వినూత్న విధానాలతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో అమ్మవారి దర్శనం మధురానుభూతిని కలిగించేలా ఏర్పాట్లు చేశామన్నారు. సామాన్య భక్తులను దృష్టిలో ఉంచుకొని రూ. 500 టికెట్‌ను రద్దు చేశామని.. అదేవిధంగా రద్దీ ఎక్కువగా లేని ఉదయం ఏడు నుంచి 9 గంటల మధ్య, సాయంత్రం మూడు నుంచి ఐదు గంటల మధ్య వీఐపీ దర్శనాలు ఉంటాయని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులకు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. వినాయక గుడి నుంచి.. టోల్ గేట్ ద్వారా కొండపైకి వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకునేందుకు ఏర్పాటుచేసిన క్యూలైన్లతోపాటు ఇతర క్యూలైన్లలో ప్రతి 100 మీటర్లకు క్యూఆర్ కోడ్‌తో ఫీడ్ కొండపైకి వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకునేందుకు ఏర్పాటుచేసిన క్యూలైన్లతోపాటు ఇతర క్యూలైన్లలో ప్రతి 100 మీటర్లకు క్యూఆర్ కోడ్‌తో ఫీడ్ బ్యాక్ తెలిపేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి 50 మీటర్లకు ఒక అత్యవసర ద్వారాన్ని ఏర్పాటుచేసినట్లు వివరించారు. 90 శాతానికి పైగా సంతృప్తి స్థాయి నమోదయ్యేలా క్యూలైన్లలో వేచిఉండే సమయాన్ని బాగా తగ్గించేందుకు కృషిచేస్తున్నామన్నారు. మోడల్ గెస్ట్‌హౌస్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రానికి 500 సీసీటీవీలను అనుసంధానించినట్లు కలెక్టర్ తెలిపారు.



**కృత్రిమ మేధతో క్యూలైన్ల పర్యవేక్షణ:**

కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతతో క్యూలైన్లను నిరంతరం పర్యవేక్షించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. మూలానక్షత్రం రోజున గౌరవ ముఖ్యమంత్రి అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. మొత్తం ప్రాంతాన్ని 35 సెక్టార్లుగా విభజించి.. ఒక్కో సెక్టారుకు రెవెన్యూ, వీఎంసీ, పోలీస్.. ఇలా వివిధ శాఖల అధికారుల బృందాలను నియమించామని వివరించారు. 100 మీ. %-% 500 మీ. పరిధిలోని సెక్టార్‌లో ఏ సమస్య ఎదురైనా ఈ బృందాలు తక్షణం స్పందించి సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటాయని.. కమాండ్ కంట్రోల్ కేంద్రానికి సమాచారం అందిస్తాయని వివరించారు. అందరం సమష్టిగా పనిచేసి దసరా మహోత్సవాలను విజయవంతం చేద్దామని.. ఈ ప్రక్రియలో మీడియా భాగస్వామ్యం చాలా కీలకమని పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ మంత్రుల బృందం సూచనలను పరగణనలోకి తీసుకొని ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా చేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

**స్వీయ నియంత్రణతో సమష్టిగా కృషిచేద్దాం..**

దసరా మహోత్సవాల మహా యజంలో భాగమవుతున్న ప్రతిఒక్కరూ స్వీయ నియంత్రణతో సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందని.. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భద్రతా ఏర్పాట్లు చేశామని సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు తెలిపారు. గతేడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. పార్కింగ్, హోల్డింగ్ పాయింట్లు, రవాణా, శాంతిభద్రతల పరిరక్షణ.. ఇలా ప్రతి అంశంలోనూ కొండపైన, కొండ కింద ప్రాంతాల్లో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నామని సీపీ రాజశేఖరబాబు తెలిపారు. వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం.. చాలా ముఖ్యమైన పారిశుద్ధ్యం, మినరల్ వాటర్ పంపిణీ, మరుగుదొడ్లు వంటి వాటికి సంబంధించిన ఏర్పాట్లను వివరించారు. 40 పాయింట్లలో 25 లక్షల వాటర్ బాటిళ్లను సిద్ధంగా ఉంచనున్నట్లు తెలిపారు. మూడు షిఫ్టుల్లో 1,600 మంది సిబ్బంది పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొననున్నారని తెలిపారు. 405 మొబైల్ టాయిలెట్లను కూడా ఏర్పాటు చేసినట్లు ధ్యానచంద్ర వెల్లడించారు.ఆలయ ఈవో వీకే శీనా నాయక్.. లడ్డూ ప్రసాదాల తయారీ, విక్రయ కేంద్రాలు, అన్న ప్రసాదం అందించేందుకు చేసిన ఏర్పాట్లు తదితరాలను వివరించారు. క్యూలైన్లలో భక్తులకు తాగునీటితో పాటు పాలు, మజ్జిగ, బిస్కట్ ప్యాకెట్లు అందిస్తామని తెలిపారు.

# ఉచిత క్యూ లైన్లోనే గోపురాలు, ధ్వజస్తంభాన్ని చూసే అవకాశం

- జేసీ, డీఆర్‌వో, ఆర్‌డీవోలతో ఉచిత క్యూలైన్లో వెళ్లి దర్శనం చేసుకున్న కలెక్టర్ లక్ష్మీశ
- ఏర్పాట్లపై భక్తుల అభిప్రాయం తెలుసుకున్న కలెక్టర్

విజయవాడ ఎల్లో సింగం

దసరా శరన్నవరాత్రుల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శనివారం సాయంత్రం జేసీ ఇలక్కియ, విజయవాడ ఆర్డిఓ కె. చైతన్య, నందిగామ ఆర్డిఓ కే.బాలకృష్ణ, తిరువూరు ఆర్డీవో కె. మాధురి, డిఆర్ఓ లక్ష్మీ నరసింహం, ఇతర ముఖ్య అధికారులతో కలిసి పరిశీలించారు. వినాయకుడి గుడి నుంచి అమ్మవారి గుడి వరకు ఉన్న క్యూలైన్లలో కాలినడకన వెళ్లి అణువణువునా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ%ొ%. మిగిలిన క్యూలైన్లతో పోల్చితే ఉచిత క్యూలైన్ దర్శనంతో ఆలయ గోపురాలను, ధ్వజస్తంభాన్ని దర్శించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఉచిత క్యూ లైన్ లో పరిసరాలను చక్కగా పరిశీలించవచ్చని, కృష్ణమ్మ అందాలనూ వీక్షించవచ్చని అన్నారు. సాధారణ భక్తులకే పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ఉచిత క్యూ లైన్ లో మంచినీటి కి కొత్త గ్లాసులు ఏర్పాటు చేయాలని, బేసిన్లను యాసిడ్ తో శుభ్రం చేయించాలని ఆదేశించారు. గోవులను తరలించిన అనంతరం ఆ ప్రాంతాన్ని శుభ్రపరచకపోవడంపై ఆలయ గోవులను తరలించిన అనంతరం ఆ ప్రాంతాన్ని శుభ్రపరచకపోవడంపై ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌంటర్లలో పోస్టర్లు చినిగి ఉండటాన్ని గమనించి వెంటనే కొత్తవి ఏర్పాటుచేయాలని ఆదేశించారు. క్యూ లైన్ లో ఉన్న ఎత్తుపల్లాలను సరిచేయాలని చెప్పారు. చెట్టు ముందున్న ద్వారం తలుపు దెబ్బతిన్నదాన్ని గమనించి, వెంటనే మరమ్మతులు చేయించాలని చెప్పారు. అనంతరం భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జేసీ కలెక్టర్ ఇలక్కియ, విజయవాడ ఆర్డిఓ కె. చైతన్య, నందిగామ ఆర్డిఓ కే. బాలకృష్ణ, తిరువూరు ఆర్డీవో కె. మాధురి, డిఆర్ఓ లక్ష్మీ నరసింహం, డిఆర్డిఎ పిడి ఏఎన్ వి నాంచారరావు, డిపిఓ లావణ్య కుమారి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బాని, డిప్యూటీ లేబర్ కమిషనర్ ధనలక్ష్మి, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి,పచ్చదనం,పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## స్వచ్చత కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలి: డీఎంహెచ్ వో

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:–

ఆరోగ్యకరమైన జీవన విధానానికి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. రావివలస పీ.హెచ్.సీ లో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో శనివారం ఆయన వైద్య సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో మొక్కలు నాటారు,ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రతను పరిశీలించారు.పలు ఆరోగ్య సమస్యలతో వస్తున్న రోగులకు ఆసుపత్రి వాతావరణం ఆహ్లాదం కలిగించేలా ఉండాలని అన్నారు, ప్రాంగణంలో మొక్కలు, ప్రకృతి, పచ్చదనంతో ఉండేలా చూసుకోవాలని తద్వా రా ప్రాణవాయువు సమృద్ధిగా లభిస్తుందని,వాతావరణ వేడిని తగ్గిస్తాయని అన్నారు.అనంతరం పీహెచ్ సీ లో ఆరో గ్య సేవలు అందుతున్న తీరుపై పరిశీ లించి అక్కడ రోగులతో మాట్లాడి వారి అనారోగ్య సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర నోడ ల్ అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరా వు మాట్లాడుతూ ప్రతీ నెలా మూడవ శనివారం అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధి లో స్వచ్ఛంధ్ర కార్యక్రమాలు నిర్వహిం చి వివరాలు సాసా పోర్టల్ లో నమోదు చేయాలన్నారు.అనంతరం అందరూ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్య క్రమంలో జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధి కారి డాక్టర్ టి. జగన్మోహనరావు, ఎపిడి మియాజిస్ట్



డా.సూర్య కౌశిక్, వైద్యాధి కారి డా కె.కీర్తి, ఈఓ ఎస్.ప్రకాష్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి

## ప్రజలు అప్రమత్తంగా ఉండండి

- చిన్నపిల్లలను వంకలు, వాగుల వద్దకు వెళ్ళనివ్వకండి
- వానల నేపథ్యంలో అధికారులు తీసుకుంటున్న చర్యలు భేష్
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్త తీసుకోండి
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

<ins>చిత్తూరు సెప్టెంబర్ 20(ఎల్లో సింగం)</ins>
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయనీ. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,చిన్న పిల్లలను వంకలు, వాగుల వద్దకు వెళ్ళనివ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వానల తీవ్రతను ముందుగానే పసిగట్టిన అధికారులు. అందుకు అనుగుణంగా తీసుకున్న చర్యలు భేషుగ్గా ఉన్నాయన్నారు. కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో శనివారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వర్షాలు విస్తారంగా కురవడం శుభపరిణామమన్నారు. మరీ ముఖ్యంగా చిత్తూరు పార్లమెంటు పరిధిలో కురుస్తున్న వర్షాలతో వాగులు వంకలు, నదులు పొంగి ప్రవహిస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో.పరిస్థితిని ముందు చూపుతో గుర్తించిన అధికారులు, అప్రమత్తతో వ్యవహరించి తీసుకున్న చర్యలు సత్ఫలితాలనిచ్చాయన్నారు. ఇకపోతే.. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అధికారులకు సూచించారు.



## చంద్రగిరిలో మూలస్థాన ఎల్లమ్మతల్లి దేవీ నవరాత్రి ఉత్సవాలు

<ins>చంద్రగిరి సెప్టెంబర్ 20 (ఎల్లో సింగం)</ins>
దేవీ నవరాత్రి ఉత్సవాలపై ఆలయ అధికారులు పాలకమండలి చైర్మన్ తో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన ఆలయ చైర్మన్,అర్చకులు, మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించిన ఎమ్మెల్యే .నవరాత్రి ఉత్సవాలు సంబంధించి పోస్టర్ ను ఆలయ ఈవో,చైర్మన్ కమిటీ సభ్యులతో కలసి ఆవిష్కరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని. నవరాత్రి ఉత్సవాలకు సంబందించి ఆలయ ఈవో, చైర్మన్, కమిటీ సభ్యులు, భక్తుల నుంచి సూచనలు సలహాలు స్వీకరించిన ఎమ్మెల్యే.ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆలయ ఈఓ, చైర్మన్ కు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే .ఆలయానికి వచ్చే భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదం పంపిణీ చేయాలని ఆలయ ఈవో, చైర్మన్ కు తెలిపిన ఎమ్మెల్యే.ముఖ్యంగా ఆలయ పరిసరాలలో శానిటేషన్, పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలని పంచాయతీ అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే.పార్టీలకు అతీతంగా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా



నిర్వహించాలని ప్రజలకు పిలుపు నిచ్చిన ఎమ్మెల్యే.చంద్రగిరి పట్టణానికి చెందిన రాజు గోపాల్ శెట్టి కుటుంబ సభ్యులు శ్రీ శ్రీ శ్రీ మూలస్థాన ఎల్లమ్మతల్లి అమ్మవారికి వెండి తాపడంతో కూడిన గజ వాహనంను ఇవ్వనున్నారు.దాతను సత్కరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, చైర్మన్, మండల స్థాయి అధికారులు,కమిటీ సభ్యులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలే మనకు ప్రాణదాతలు...

### జిల్లా కలెక్టర్ పి.ప్రభాకర్ రెడ్డి



<ins>బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-</ins>
మొక్కలే మనకు ప్రాణదాతలని జిల్లా కలెక్టర్ పి.ప్రభాకర్ రెడ్డి అన్నారు.శనివారం స్వచ్ఛఆంధ్రా స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భం గా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణకు, భూమిపై కాలుష్యాన్ని తగ్గించడానికి, ప్రాణవాయువు శాతాన్ని పెంచడానికి సంజీవనిలా పని చేస్తుంద ని అన్నారు.ప్రతీ ఒక్కరూ కూడా మొక్క లను నాటాలని జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రె డ్డి కోరారు.ప్రజలు ఇంట్లో, కార్యాలయా ల్లో మొక్కలు పెంచుకోవచ్చునని, ఇది ఆరోగ్యానికి కూడా మంచిదని సూచిం చారు. మొక్కల పెంపకంలో ప్రజల్లో అ వగాహన కల్పించడానికి యువత ముం దుకు రావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రభాకర్ రెడ్డి కోరారు.

## గ్రామ రెవిన్యూ కోర్టులు నిర్వహించండి...

### జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర్ రెడ్డి

<ins>బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-</ins>
గ్రామ రెవెన్యూ కోర్టు నిర్వహించి ఆయా గ్రామాలలోని రెవెన్యూ కేసులును పరి ష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు.పిటిషనర్ ను కార్యాలయానికి పిలిపించకుండా వారి వద్దకే వెళ్లి న్యాయాన్ని అందించాలన్నా రు. గ్రామ రెవెన్యూ కోర్టులు నిర్వహిం చాలని తద్వారా కేసులు త్వరితగతిన పరిష్కరించడానికి అవకాశం ఉంటుం దని అన్నారు.శనివారం సబ్ కలెక్టర్లతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహిం చారు. టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ రెవె న్యూ కోర్టులలో ఉన్న కేసులను కేసు నమోదైన 3 నెలల్లోగా పరిష్కరించా లని సబ్ కలెక్టర్లను ఆదేశించారు.శని వారం ఉదయం కలెక్టర్ రెవెన్యూ కేసు లను సమీక్షిస్తూ కేసులను గ్రామాల వా రిగా గుర్తించి ముందస్తుగా ఇరు వర్గాల కు నోటీసులు ఇచ్చి ఆయా గ్రామాల్లోనే కోర్టులను నిర్వహించి అక్కడి అక్కడే తీర్పును వెలువరించేలా చర్యలు తీసు కోవాలన్నారు.గ్రామ రెవెన్యూ



కోర్టులు నిర్వహించడానికి ముందస్తు ప్రణాళి కలను సిద్ధం చేసుకోని ఒక నిర్దిష్ట ప్రణా ళికతో పనిచేయాలని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు.ఈ రెవెన్యూ కోర్టుల లో జిల్లా కలెక్టర్ గా నేను పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.ఈ టెలికా న్ఫరెన్స్ లో పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన గ్రానైట్ లోడు లారీ పెను ప్రమాదం



<ins>సీతంపేట సెప్టెంబర్ 20(ఎల్లో సింగం)</ins>
ఐటీడీఏ సమీపంలో గ్రానైట్ లారీ సెంటర్ లైటింగ్ డివైడర్ను ఢీకొట్టిన సంఘటనలోతృటిలో పెను ప్రమాదం తప్పింది. కొత్తూరువైపు నుంచి పాలకొండ వైపు వెళుతున్నగ్రానైట్ లారీ శుక్రవారం అర్ధరాత్రి డ్రైవర్ నిద్ర మత్తులో డివైడర్ పైకి లారీఎక్కించడంతో గ్రానైట్ లారీ డివైడర్ పై నిలిచిపోయింది. దీనివలన ఎటువంటిప్రమాదం జరగలేదు ఆ సమీపంలోనేగృహాలు లో నివాసం ఉంటున్నారు. డివైడర్ పైకి ఎక్కకుండా సమీపంలో ఇల్ల వద్దకు లారీవెళ్లి ఉంటే పెను ప్రమాదం జరిగి ఉండేదనిఅక్కడ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.గతంలో కూడా ఇసుక లారీ సెంటర్ లైట్ డివైడర్ను ఢీ కొట్టి పెను ప్రమాదం జరిగిసంఘటన మరవకముందే గ్రానైట్ లారీ ఈవిధంగా ప్రమాదం జరగడం రహదారిప్రక్కన ఉన్నవారుభయాందోళనచెందుతున్నారు. ఛత్తీస్ గడ్ జార?ండ్ ఒడిస్సారాష్ట్రాలకు చెందిన హెవీ వెహికల్స్ ఈమార్గం గుండా తిరగడం ఎప్పుడు ఏప్రమాదం సంభవిస్తుందో అనే భయంతోప్రజల బిక్కుబిక్కుమంటున్నారు.

## స్త్రీలందరూ వారి ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### డాక్టర్ మాచర్ల సుహాసిని

<ins>విజయవాడ ,ఎల్లో సింగం</ins>
ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని, పింగళి వెంకయ్య సమావేశం మందిరం నందు శనివారం స్వాస్థనారి ససక్త పరివార అభియాన్, కార్యక్రమంలో భాగంగా, ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరం నందు వివిధ శాఖలలో పనిచేయుచున్న మహిళలందరికీ, ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ప్రతి స్త్రీ వివిధ రకాల పరీక్షలతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ కూడా తప్పనిసరిగా చేయించుకోవాలని, తెలిపారు. ఈ స్వస్థనారి ససక్త పరివార్ అభియాన్, కార్యక్రమమును జిల్లాలో ఉన్న ప్రతి మహిళ తప్పనిసరిగా




ఉపయోగించుకోవాలని, తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంను పరిశీలించుటకు జిల్లా జాయింట్ కలెక్టర్ గౌరవ ఇలకియా మేడం, విచ్చేయుట జరిగినది.

# మానవత్వానికి ప్రతిరూపం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## తక్షణ స్పందనతో ఆమె తన సిఫారసు లేఖతో9,14,683 రూపాయల చెక్ పంపిణి

**నందిగామ, సెప్టెంబర్ 20, ఎల్లో సింగం:** మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , ఒక విషాదకర సంఘటనలో ఆర్థిక సహాయం అందజేసి ప్రజల మనసులు గెలుచుకున్నారు. నందిగామ మండలం కంచల గ్రామానికి చెందిన రామిరెడ్డి వివేక్, ప్యాంక్రియాటైటిస్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో 42 రోజుల పాటు చికిత్స పొందారు. హైదరాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో 42 రోజుల పాటు చికిత్స పొందారు. ఈ చికిత్సకు సుమారు 36 లక్షల రూపాయలు ఖర్చు అయినప్పటికీ, ఫలితం లేకుండా వివేక్ మృతి చెందడం జరిగింది. ఈ విషాదకర విషయాన్ని వివేక్ కుటుంబ సభ్యులు, ముఖ్యంగా తండ్రి కొండలరావు మరియు స్థానిక నాయకులు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణ స్పందనతో ఆమె తన సిఫారసు లేఖతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. ఫలితంగా, ఆమె కార్యాలయంలో స్థానిక నాయకుల సమక్షంలో వివేక్ తండ్రి కొండలరావు కి 9,14,683 రూపాయల చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తంగిరాల సౌమ్య , "కూటమి ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వం. ఇటువంటి ఆర్థిక సహాయాన్ని అందజేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. మరోవైపు, రామిరెడ్డి కొండలరావు గారు భావోద్వేగంతో స్పందిస్తూ, "ఆజన్మాంతం కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటాము. ఇటువంటి విపత్కర పరిస్థితిలో ఇంతటి ఆర్థిక సహాయం అందజేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికి మరియు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య వారికి హృదయపూర్వక ధన్యవాదాలు" అని తెలిపారు. ఈ సంఘటన ప్రభుత్వం ప్రజలకు ఎంత దగ్గరగా ఉందో చూపిస్తోంది. తంగిరాల సౌమ్య మానవత్వపూరిత చర్యలు స్థానికుల మధ్య ప్రశంసలు అందుకుంటున్నాయి. కార్యక్రమంలో



కూటమి నేతలతో కలసి నందిగామ మండలం చందాపురం గ్రామానికి చెందిన ఉన్నం నారాయణ కు 2,17,200 రూపాయల చెక్కు మరియు నందిగామ కు చెందిన అనూషకు 72,748 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

# లారీలో తరలిపోతున్న ఖరీదైన అక్రమ కలప ...

## ఫారెస్ట్ అధికారులకు ఫోన్ చేసిన స్పందన నిల్




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-** రాష్ట్రంలోని ఖరీదైన కలప ప్రతిరోజు వందల వేల టన్నులు అక్రమంగా తరలి పోతున్న రాష్ట్రంలోని ఫారెస్ట్ అధికారు లు కనీసం స్పందించకపోవడం దురదృ ష్టంగా ఉంది. శనివారం రాత్రి పార్వతీపు రం మన్యం జిల్లా సీతానగరం పరిసర ప్రాంతాల నుండి అక్రమంగా లారీలో కల ప రవాణా అవుతుంది ఇది కేవలం పార్వతీపురం మన్యం జిల్లా కాకుండా మక్కువ, బలిజిపేట, బొబ్బిలి ఇతర మండలాల నుండి ప్రతిరోజు వేల టన్ను ల కలప అక్రమంగా రవాణా అవుతున్న ఫారెస్ట్ అధికారులు మామూళ్ల మత్తు లో ఊగుతూ చూసి చూడనట్లు వ్యవ హరిస్తున్నారు. శనివారం రాత్రి సీతాన గరం నుండి ప్రధాన రహదారి గుండా వెళ్లకుండా లూప్ లైన్ లో బలిజిపేట కోమటిపల్లి జగన్నాధపురం బొబ్బిలి పోలీస్ స్టేషన్ మీదుగానే ఈ అక్రమ కల ప లారీ అనకాపల్లి లో ఉన్న బొబ్బిలి పోలీస్ స్టేషన్ మీదుగానే ఈ అక్రమ కల ప లారీ అనకాపల్లి లో ఉన్న నోకాంబిక ఎంటర్ ప్రెజస్ కు కలప రవాణా చేస్తు న్నట్లు లారీ డ్రైవర్ తెలిపారు. నాగమ ల్లేశ్వరరావు వ్యక్తి ఈ కలపను ఏపీ 26 టిబి 17 29 నెంబర్ గల లారీలో అక్ర మంగా రవాణా చేస్తున్నారు. కేవలం అనకాపల్లి కాకుండా విజయనగరం జిల్లా పరిధిలోని బొబ్బిలి మండలంలో ఉన్న అనేక స్థానంలో పాటుగా రాజాం పట్టణంలో గల వైసీపీ నాయకుడు సాన మిల్లు కూడా ప్రతిరోజు అక్రమంగా కలప రవాణా అవుతుంది. అలాగే రామభద్ర పురం శివారులోని భూసాయివలస తదితర సాన మిల్లులు కూడా ప్రతిరోజు వందల వేల టన్నులు కలప అక్రమ రవాణా అవుతున్న అధికారులు స్పం దించకపోవడంలో ప్రజలకు అనుమా నాలకు తావిస్తోంది. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రిగా, అటవీ శాఖ మంత్రిగా బాధ్య తలు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్ అనే క సార్లు అక్రమ కలప రవాణా నివారిం చాలని ఒక చెట్టును కొడితే పది చెట్లు నాటాలని ఆయన సందేశం ఇచ్చినప్ప టికీ ఆయన శాఖలోనే ఆయన ఇచ్చిన ఆదేశాలను ఆ శాఖ అధికారులు బేఖా తర్ చేయడం విశేషం. ఇప్పటికైనా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అటవీ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమా లపై, ఖరీదైన కలప అక్రమ రవాణాపై దృష్టి సారించి




ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని పచ్చదనాన్ని పరిరక్షించా లని ప్రజలు కోరుతున్నారు. అక్రమ కల ప రవాణాదారులపై కఠినంగా వ్యవహ రించి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజ లు కోరుతున్నారు..

# అపార్థం చేసుకోవద్దు...

## నాయి బ్రాహ్మణుల గురించి ఎమ్మెల్యే ఏం చెప్పాడంటే...


**బాపట్ల)ఎల్లో సింగం ప్రతినిధి,** శనివారం సాయంత్రం బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులతో తనకున్న సాన్నిహిత్యాన్ని సంబంధాన్ని పంచుకున్నారు. శనివారం ఉదయం కూటమి పార్టీ శ్రేణులతో బాపట్ల ఎమ్మెల్యే నిర్మాణంలో ఆగిన బాపట్ల మెడికల్ కాలేజీని సందర్శించారు. కూటమి ప్రభుత్వం నిర్దేశించిన పిపిపి విధానాన్ని తప్పుపడుతూ వ్యతిరేకిస్తూ నిరసన చేపడుతున్న వైసిపి ఇతర రాజకీయ పార్టీల వైఖరిని మీడియా ముఖంగా ఖండించే సమయంలో మాటల ప్రవాహంలో అచేతనంగా ఒక పాత సామెతను గుర్తు చేస్తూ వైసిపి,ఇతర రాజకీయ పార్టీలు పని పాట లేకుండా ప్రజల శ్రేయస్సుకై పనిచేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారని నరేంద్ర వర్మ మండిపడ్డారు. మరోవైపు కూటమి ప్రభుత్వ సానుభూతిపరులు గతంలో పనిచేసిన బాపట్ల మాజీ ఎమ్మెల్యే మెడికల్ కాలేజీకి దానం చేసిన 50 ఎకరాల భూమి కుంభకోణంకు సంబంధించిన ప్రతులను సోషల్ మీడియాలో ప్రచురిస్తూ ప్రతి విమర్శలు గుప్పిస్తున్నారు. మెడికల్ కాలేజీ వ్యవహారంపై రేగుతున్న ఈ దుమారంలో ఒక నిప్పు రవ్వల నాయి బ్రాహ్మణుల విషయంలో బాపట్ల ఎమ్మెల్యే నోరుతూలి మాట్లాడడని వారి కులాన్ని కించపరిచాడని కొంతమంది ఎమ్మెల్యే నరేంద్ర వర్మపై నిందలు మోపే దృశ్యాన్ని తెరపైకి తీసుకొచ్చారు. అంతేకాదు నాయి బ్రాహ్మణుల సంఘం నుండి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కు బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తాయని తక్షణమే క్షమాపణ చెప్పాలని ఓ పెద్దమనిషి నరేంద్ర వర్మతో మాట్లాడిన ఫోన్ కాల్ రికార్డింగ్ సోషల్ మీడియా గ్రూపులో ప్లే అవుతూ ఉంది. జరుగుతున్న పరిణామాలన్నింటికీ చెక్ పెడుతూ బాపట్ల శాసనసభ్యులు తన నివాసంలో శనివారం సాయంత్రం ఉదయం తాను మాట్లాడిన సందర్భాన్ని గుర్తు చేస్తూ నాయి బ్రాహ్మణులు అందించిన సహకారంతో తాను ఈరోజు ఎమ్మెల్యేగా ఉన్నానని వారు నాకు సోదర సమానులని కొన్ని సంవత్సరాల నుండి తన వ్యాపారంలో వారిని భాగస్వాములుగా చేసుకొని వారితో కలిసి భోజనం కూడా చేశాను అని... అయితే కొంతమంది పని కట్టుకుని తన ప్రతిష్టను దిగజార్చేలా కుల ప్రస్తావన తెరపైకి తెచ్చి పచ్చని సంబంధాలలో చిచ్చు పెడుతున్నారని వివరణ ఇచ్చారు. నాయి బ్రాహ్మణ సోదరులు ఒకవేళ అపార్థం చేసుకుని మనసు నొచ్చుకొని ఉంటే తాను క్షమాపణలు కోరుతున్నట్లు మీడియా ముఖంగా వెల్లడించారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఇచ్చిన వివరణతో ఎస్సీ సామాజిక వర్గ నాయకులు బహుజన సమాజ పార్టీ నాయకులు సంతృప్తి చెందక ప్రతి విమర్శలు చేస్తూ సోషల్ మీడియాలో విమర్శలు చేస్తూ నరేంద్ర వర్మ ఎస్సీ సామాజిక వర్గాన్ని విమర్శించడం సరికాదని వారు వాదనలకు దిగారు. వారి వాదనలకు ప్రతిగా కూటమికి చెందిన కొంతమంది నాయకులు మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి నాడు ఎస్సీలపై చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ వారి విమర్శలను తిప్పికొడుతున్నారు. మొత్తానికి మెడికల్ కాలేజీ నిర్మాణ వ్యవహారం మరో కొత్త రూపం దాల్చి కుల రాజకీయ ఘర్షణలకు దారి తీసే విధంగా ఉందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. అంతిమంగా బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తుఫానుల దూసుకొస్తున్న విమర్శలను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు ఉపయోగపడే సుపరిపాలన చేస్తూ, బాపట్ల మెడికల్ కాలేజీ నిర్మాణం త్వరితంగా జరిగేలా చూసి, బాపట్ల బీచ్ ఫెస్టివల్ సంబరాలు అంబరాన్ని అంటేలా నిర్వహించాలని , నియోజకవర్గంలో కుల మత



ఘర్షణలకు తావు లేకుండా తాను వ్యవహరించాలని, అవినీతి లేని పాలన చేపడతానని గతంలో తాను ప్రమాణం చేసిన మాటలు నిలబెట్టుకోవాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

# రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా సామాన్యులకు సేవలందివ్వండి

- గత ఇద్దరు కలెక్టర్ల పాలన సంతృప్తికరంగా లేదు
- పార్వతీపురంలో తాగునీటి సమస్య పరిష్కరించాలి
- చినుకు పడితే మెయిన్ రోడ్డు చెరువవుతోంది చర్యలు చేపట్టాలి
- చెరువుల్లో కబ్జాలు తొలగించాలి
- భూ సమస్యలు పరిష్కరించాలి
- ఐటీడీఏను ఆదుకోవాలి
- వసతి గృహాల్లో మెనూ సక్రమంగా అమలు కావాలి
- విద్య, వైద్యం, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ ను కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:–

రాజకీయ ఒత్తిళ్ల కు లొంగకుండా సామా న్యులకు సేవలు చేరేలా జిల్లాలో పాలన సాగాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఓ బీ సీ పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, ఎస్సీ సెల్ చైర్మన్ కోలా కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకర రావు, సాలూరు నియోజకవర్గం ఇన్ ఛార్జ్ గేదెల రామకృష్ణ తదితరులు జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకరరెడ్డి ని మర్యా ద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతించారు. ఈ సందర్భం గా వారు సమస్యలతో కూడిన వినతిప త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఏర్పడ్డాక పనిచేసిన ఇద్దరు కలెక్టర్ల పనితీరు తమ కు సంతృప్తిగా లేదన్నారు. జిల్లాలో దా దాపు పాలన గాడి తప్పిందన్నారు. పార్వతీపురం మున్సిపాలిటీ తాగునీటి సమస్య వేధిస్తోందన్నారు. డంపింగ్ యా ర్డ్ సమస్య వేధిస్తోందన్నారు. చినుకు ప డితే మెయిన్ రోడ్డు చెరువు అవుతుం దన్నారు. పార్వతీపురం తో పాటు జిల్లా లో ఉన్న కోట్లాది రూపాయలు విలువై న చెరువులు, గెడ్డలు తదితర సాగునీ టి వనరులతో పాటు ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురయ్యాయి అన్నారు. కబ్జాలు తొలగించాలన్నారు. చెరువు పక్కన ఉన్న జీరాయితి పొలాల సర్వే నెంబర్లు వేసి చెరువు స్థలాలను రిజిస్ట్రేషన్ చేస్తు న్నారన్నారు. జిల్లాను వేధిస్తున్న భూ స మస్యలు, రెవెన్యూ సమస్యలు తక్షణ మే పరిష్కరించాలన్నారు. పార్వతీపు రం ఐటీడీఏ దాదాపు క్షిణస్థితికి చేరు కుందన్నారు. ఐటీడీఏ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గిరిజనులకు విద్య,వై ద్యం,తాగు, సాగునీరు, రోడ్డు సదుపా యం కల్పించి, అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. పరిస్థితి గృహాల్లో మెనూ సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. గ్రామీ ణ రహదారులు, రోడ్లు గోతుల మయ మయ్యాయన్నారు. విద్యార్థుల మరణా లు లేకుండా తగు చర్యలు తీసుకోవాల న్నారు. విద్యా, వైద్య, అంగన్వాడి, రేష న్ డీలర్ల నియామకాల్లో ఆరోపణలు చో టు చేసుకున్నాయన్నారు. వరహాల గడ్డ దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాం తమయ్యాయన్నారు. తక్షణమే జిల్లా పాలనపై దృష్టి సారించి గాడిలో పెట్టాలని కోరారు..

# 28 నుంచి సరస్ ఎగ్జిబిషన్ జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి

విజయనగరం, ఎల్లో సింగం

విజయనగరం ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 28 నుంచి అక్టోబరు 8 వరకు అఖిలభారత డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన (సరస్ ఎగ్జిబిషన్) నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి ఆదేశించారు. ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటుకు సంబంధించి తమ ఛాంబర్‌లో శనివారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. లోయర్ ట్యాంకుబండ్ రోడ్డులోని మాన్సాస్ గ్రౌండ్‌ను ఎగ్జిబిషన్‌కు సిద్ధం చేయాలని చెప్పారు. ఈ ప్రదర్శనలో మన , రాష్ట్రంతోపాటు 18 రాష్ట్రాలకు చెందిన డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఆహార పదార్థాలు, తినుబండారాలు, దుస్తులు, వస్త్రాలు, వివిధ రకాల కలంకారీ వస్తువులు, ఆయుర్వేద ఉత్పత్తులు, గృహోపకరాణాలు, మహిళాసంఘాలు సృజనాత్మకతతో సృష్టించిన కళాకృతులను విక్రయానికి ఉంచుతున్నట్లు చెప్పారు. దీనికోసం సుమారు 220 స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ఏడాదిలాగే ఇక్కడ కూడా సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన కూడా ఉంటుందన్నారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వారు ఇబ్బంది పడకుండా తగిన వసతి, భోజన సదుపాయాలను కల్పించాలని చెప్పారు. అలాగే ఈ ప్రాంతంలో త్రాగునీరు, మరుగుదొడ్లు, ప్రాథమిక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని, వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని, ప్రదర్శన నిర్వహించేందుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జెసి ఎస్.సేధు మాధవన్, డిఆర్‌డిఏ పిడి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, డిఈఓ మాణిక్యంనాయుడు, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, ట్రాన్స్కో ఎస్ఈ లక్ష్మణరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## జిందాల్ కు కొమ్ముకాస్తున్న "సీఐ" ను సస్పెండ్ చేయాలి నిర్వాసితులు ఆందోళన

శృంగవరపుకోట, బొడ్డవార ఎల్లో సింగం




శృంగవరపుకోట సర్కిల్ ఇన్స్పెక్టర్‌జిందాల్ నిర్వాసితుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపైజిందాల్ నిర్వాసితులు నిరసన వ్యక్తం చేశారు 90 రోజులుగా శాంతియుతంగా ఎటువంటి శాంతి భద్రతలకు ఆటంకం కలక్కుండా నిరసన రక్తం చేస్తుంటే అతి చేయడం ఎవరికి అమ్ముడుపోయి ఆ పనిలో ఉన్నారో చెప్పాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు దళిత గిరిజన నిర్వాసితులకు మద్దతుగా నిలుస్తున్న నాయకులపై ప్రతిరోజు వేధింపులకు గురి చేయడమే కాకుండా వారు ఇళ్లకు పోలీసులను పంపించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని , అండగా నిలిచిన నాయకులపై కేసులు ఎవరికి అమ్ముడుపోయి ఆ పనిలో ఉన్నారో చెప్పాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు దళిత గిరిజన నిర్వాసితులకు మద్దతుగా నిలుస్తున్న నాయకులపై ప్రతిరోజు వేధింపులకు గురి చేయడమే కాకుండా వారు ఇళ్లకు పోలీసులను పంపించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని , అండగా నిలిచిన నాయకులపై కేసులు బైండవులంటూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు 90 రోజులుగా నిర్వాసితులను కనీసం రోడ్డుపై కాలు కూడా పెట్టడం లేదన్నారు ఇన్ని రోజుల నుంచి సంఖ్యలో పోలీసులను మోహరించి జిందాల్ మన్ననలు పొందే చర్యలు చేపలను సిగ్గుచేటు అన్నారు ఈ మధ్యకాలంలో నాయకుడు సత్యనారాయణ రాజు, నిర్వాసితుడు అప్పలనాయుడు వేధించడమే కాకుండా రెండు రోజులుగా స్టేషన్ లోనే బుజ్జి బెదిరింపులకు గురి చేయడం పోలీసులు చేస్తున్న అరాచకాలు చూసి చూడనట్టు మేము ఉంటున్నామని త్వరలో సీఐ చేస్తున్న అరాచకాలను బయట పెడతామని హెచ్చరిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు సిఐ అతి పొగడలకు పోకుండా ప్రజలు కోసమే పనిచేయకుండా పనిచేయాలన్నారు

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో అన్ని పోలీసు స్టేషన్ల, పరిసరాలలో "స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం నిర్వహణ...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:–

దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతినెల 3 వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆం ధ్ర కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్ర భుత్వం సూచనల మేరకు సెప్టెంబర్ 20 న పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవరెడ్డి ఆదేశాల మేరకు ప్రజల్లో శుభ్రత పై అవగాహన పెంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమంలో అధికార్లు సిబ్బంది పాల్గొని తమ కార్యాలయాలు పోలీస్ స్టేషన్ ప్రాంగణాలను పరిశుభ్రం చేశారు.జిల్లా పోలీస్ కార్యాలయం చు ట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు,అదే విధం గా డీసీఆర్బీ , ఎస్బీ, కమ్యూనికేషన్, మహిళా సెల్,డీపీఓ,ఆర్మ్డ్ రిజర్వు ఆఫీసులు మరియు జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లు, ఎస్డీపీఓ, సర్కిల్ కార్యాలయాల అధికారులు మరియు సిబ్బంది పాల్గొని స్టేషన్లను, కార్యాల యాలను శు భ్రం చేయడంతో పాటుగా నీటి డ్రైనేజీ కాలువలను శుభ్రపరిచి, మొక్కలను నాటి వాటిని చక్కగా నిర్వ హించారు. చుట్టుపక్కల పరిసరాలలో వుండే చెత్తా చెదారాలను పిచ్చి మొక్క లను,పచ్చికను తొలగించి పరిశుభ్రం చేశారు.



# ఆహ్లాదకర వాతావరణం లో అమ్మవారి పండగ జరగాలి

## రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, (ఎల్లో సింగం)
శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ సందర్భంగా విజయనగరం ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని , అమ్మవారి పండగ ప్రతి ఒక్కరి మదిలో మధుర స్మృతి గా నిలిచిపోవాలని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. అమ్మవారి పండగ, ఉత్సవ ఏర్పాట్ల పై కలెక్టరేట్ సమావేశ మందిరం లో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పండగ కోసం నగరమంతా సుందరీకరణ చేయాలని, రహదారుల పై గుంతలు లేకుండా చూడాలని, అతిధుల పట్ల ప్రొటోకాల్ సక్రమంగా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ ఏడాది గత ఏడాది కన్నా అధికంగా మహిళలు వచ్చే అవకాశం ఉందని, రెగ్యులర్ ప్రయాణాలకు ఇబ్బంది కలగకుండా అన్ని రూట్లలో బస్సు లను ఏర్పాటు చేయాలని తెలిపారు. విజయనగరం ఉత్సవాల పై మాట్లాడుతూ గత ఏడాది ఏఏ కార్యక్రమాలు నిర్వహించామో అంతకన్నా గొప్పగా ఈ ఏడాది నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమాల వివరాలను, అందుకు ఎంత మొత్తం నిధులు ఖర్చవుతాయో వివరంగా నోటు తయారు చేయి ప్రణాళికా బద్దంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంగా పని చేయాలని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు పోటీలు నిర్వహించడం ద్వారా పిల్లల్ని ప్రోత్సహించాలని తెలిపారు. ట్రాఫిక్ నిర్వహణ సక్రమంగా ఉండాలని అన్నారు. స్థానిక శాసన సభ్యులు అదితి గజపతిరాజు మాట్లాడుతూ పండగ ను, ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సాధారణ భక్తులకు ఉచిత దర్శనాలను కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ వి.ఐ.పి లను గర్భ గుడిలో ఒక్క నిమిషం కన్నా ఎక్కువ కాలం ఉండకుండా త్వరగా పంపడం వలన సాధారణ భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడవచ్చునన్నారు. ప్లాస్టిక్ వినియోగం లేకుండా చూడాలని, చెత్తను వెంట వెంటనే తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని మున్సిపల్ కమీషనర్ కు సూచించారు. గుంతలు పూడ్చడం, పచ్చదనం, విద్యుత్ కాంతులు, సుందరీకరణ , టాయిలెట్లు ఏర్పాటు తదితర పనులన్నీ ముందే జరగాలన్నారు. సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్ మాట్లాడుతూ గత ఏడాది నిర్వహించిన కార్యక్రమాల పై వివరించారు. ఈ ఏడాది గత ఏడాది నిర్వహించిన కార్యక్రమాల పై వివరించారు. ఈ ఏడాది కూడా అదే



వేదికల వద్ద అవే కార్యక్రమాలు నిర్వహించడానికి వేదికల వారీగా ఇంచార్జ్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. సోమవారం వేదికల వారీగా కార్యక్రమాలకు తుది రూపం వస్తుందని అన్నారు. క్రీడలు, సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్సు ఫేర్, కవి సమ్మేళనం , జానపద కళా ప్రదర్శనలు, నాటికలు, నాటకాలు, పుష్ప ప్రదర్శన, సరస్ ఎక్సిబిషన్ తదితర కార్యక్రమాలను యదా విధిగా నిర్వహించడానికి సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్.పి సౌమ్య లత, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, అసిస్టెంట్ కమీషనర్ శిరీష, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు మరింత చేరువగా ఎస్ఎంఎస్ సాంకేతిక సలహా సేవలు

**- డిల్లీ రావు ఐఏఎస్ వ్యవసాయ సంచాలకులు**

**- ఎస్ఎంఎస్ -సంక్షిప్త సమాచార సందేశాల ద్వారా సాంకేతిక సేవలను కొత్తగా ప్రవేశపెట్టిన ఎపి ఎయిమ్స్ 2.0**

**- APAIMS 2.0 ( ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ సమాచార యాజమాన్య వ్యవస్థ 2.0)**

**- ఈ పద్ధతిలో ప్రాంతానికి అనువైన వ్యవసాయ వనరుల లభ్యత , క్షేత్ర పరిస్థితులకు అనుకూలమైన సమగ్ర సాగు సమాచార సలహాలు అందించడం .**

**- తక్కువ సమయంలో ఎక్కువ పరిధిలోని రైతులకు బల్క్ ఎస్ఎం ఎస్ ల ద్వారా సాంకేతిక సలహాల చేరవేత**

**- ఈ విధానములో తెగుళ్లు ,పురుగుల తాకిడి మాత్రమే కాకుండా పోషక లోప సమస్యలను కూడా కృత్రిమ మేధ ద్వారా ముందుగానే అంచనాకు వచ్చి ,తెగుళ్లపై ముందుగానే హెచ్చరించే పద్ధతిని (Pest forewarning) ప్రవేశ పెట్టడం జరిగింది**

విజయవాడ , (ఎల్లో సింగం)
రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు ఐఏఎస్ బల్క్ %ూమీూ% ల విడుదల ప్రక్రియ ( %ూమీూ ్రాఖూం ణూఔచీ%) కార్యక్రమం ప్రారంభించిన తర్వాత పత్రికా ప్రకటన విడుదల చేస్తూ వ్యవసాయ శాఖ రైతులకు సమయానుకూలమైన తక్షణ క్షేత్ర స్థాయి సాంకేతిక సలహాలను,సూచనలను అందించే కార్యక్రమాన్ని నూతనంగా ప్రవేశ పెట్టడం జరిగింది అని తెలిపారు . ఇందుకోసం ఎపి ఎయిమ్స్ 2.0 %ూూూూ×మీూ% 2.0 పథకం లో భాగంగా వాసర్ లాబ్స్ అభివృద్ధి చేసిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వ్యవస్థ ద్వారా పంటల, ప్రాంతాల వారీగా ప్రత్యేకంగా రూపకల్పన చేసిన సలహాలను ప్రత్యక్షంగా ,వాస్తవ సమయములో క్షేత్ర స్థాయి పరిస్థితులకు అనువైన సూచనలను ఎక్కువ సంఖ్యలో కావలసిన రైతులకు SMS సంక్షిప్త సమాచార సందేశాలను చేరవేయడం జరుగుతుంది.
క్షేత్ర స్థాయిలో గ్రామ రైతు సేవా కేంద్రం సిబ్బంది ,మండల వ్యవసాయ అధికారులు , ఏపిపిఎస్ ఎస్ %ూూూూూ% ఆంధ్ర ప్రదేశ్ పురుగుల నిఘా సర్వే వ్యవస్థ యాప్ %ూూూ% ద్వారా క్షేత్ర స్థాయిలో సేకరించి పొందుపరిచే ఫోటోలు , తదితర క్షేత్ర స్థాయిలో గ్రామ రైతు సేవా కేంద్రం సిబ్బంది ,మండల వ్యవసాయ అధికారులు , ఏపిపిఎస్ ఎస్ %ూూూూూ% ఆంధ్ర ప్రదేశ్ పురుగుల నిఘా సర్వే వ్యవస్థ యాప్ %ూూూ% ద్వారా క్షేత్ర స్థాయిలో సేకరించి పొందుపరిచే ఫోటోలు , తదితర సమాచారం ఆధారముగా ఒకే సమయములో ఆ ప్రాంతానికి చెందిన ఎక్కువ మంది రైతులకు క్షేత్రస్థాయి తక్షణ అవసరాలకు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం తో కూడుకున్న సలహాలు రూపొందించబడతాయి. గత కొన్నేళ్ల



వారసత్వ సాగు సమాచార డేటా ,సాగు నీరు, పురుగుల ,తెగుళ్లకు అత్యంత అనుకూలముగా ఉండే వాతావరణ పరిస్థితులు ,వర్ష పాతం తదితర అంశాలను ఎంచుకుని కృత్రిమ మేధ ద్వారా రైతులు తమ ప్రాంతములోని పంటలకు మరియు వ్యవసాయ పద్ధతుల అవసరానికి అనుగుణమైన క్షేత్ర స్థాయి ముందస్తు హెచ్చరికలు , పరిష్కార మార్గం పొందగలుగుతారని తెలియచేశారు . ఎస్ఎంఎస్ ల ద్వారా సమాచారం పొందడం కేవలం ఖరీదు తో కూడుకున్న ఆండ్రాయిడ్ , యాపిల్ మొబైల్ ఫోన్ లకు మాత్రమే పరిమితం కాకుండా , సాధారణ ఫీచర్లు తో ఉన్న మొబైల్ ఫోన్ లను ఉపయోగించే రైతులు కూడా ఈ ప్రయోజనాన్ని పొందగలుగుతారని తెలిపారు .
ఒక ప్రాంతంలోని రైతులకు,వారికి అవసరమైన తక్షణ సాంకేతిక సలహాలను బల్క్ %ూమీూ% సంక్షిప్త సమాచార పుష్ ద్వారా పెద్ద సంఖ్యలో సమూహంగా పంపిణీ చేయబడటం అనే అంశం వల్ల రైతులు తెగుళ్లు పురుగులపై ఆధునిక జ్ఞాన సముపార్జన పొంది స్వయం నిర్ణయాలు తీసుకునేలా దోహదపడి ,రైతులను నిపుణులుగా తీర్చి దిద్దుతుందని డిల్లీ రావు తెలిపారు . ఈ నూతనముగా ప్రవేశపెట్టిన %ూమీూ% సలహాల ద్వారా వ్యవసాయ శాఖ అందించే సమాచార పరిధి తక్కువ సమయంలో విస్తరించడమే కాకుండా, రైతులు తక్షణమే ఉపయోగించకోగలిగే సాంకేతిక పరిజ్ఞానం పొందుతారని ఇది వారికి సరైన నిర్ణయాలు తీసుకునే అవకాశం కల్పించి, ఉత్పాదకతను పెంచడంలో, అలాగే సాగులో ఎదురయ్యే సమస్యలను తగ్గించడంలో తోడ్పడుతుంది తెలిపారు. వారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు నూతన సాంకేతిక పరిజ్ఞానం తో కూడుకున్న వ్యవసాయ విధానాలను అంది పుచ్చుకుని రాష్ట్రములోని రైతులకు మరింత అవగాహన పెంచేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

# కూటమి పాలనలో భారీగా పెరిగిన డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ లబ్దిదారులు, వ్యయం

## -ఉచిత వైద్యసేవలపై దుష్ప్రచారాన్ని ఖండించిన మంత్రి

అమరావతి, (ఎల్లో సింగం)
కూటమి ప్రభుత్వ పాలనలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఉచిత సేవలు పొందే లబ్దిదారులు, అందుకు సంబంధించిన వ్యయంలో భారీ వృద్ధి నమోదైందని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. శుక్రవారం ఉదయం శాసన సభలో ప్రశ్నోత్తరాల కాల సమయంలో ఇందుకు సంబంధించిన వివరాల్ని తెలిపారు. ఉచిత వైద్య సేవల పథకం అమలుపై కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఈ వాస్తవాలు ఎండగట్టాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంపై సభ్యుడు శ్రీ మహమ్మద్ నజీర్ అడిగిన ప్రశ్నకు మంత్రి వివరాణాత్మక సమాధాన్నిచ్చారు.

**నాటికి నేటికి వ్యత్యాసం**

కూటమి ప్రభుత్వ పాలనలో మొదటి ఏడాదైన 2024-25లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ లబ్దిదారుల సంఖ్య 6.68 శాతం పెరిగి 13,42,673కు చేరుకుందని మంత్రి తెలిపారు. 2023-24లో లబ్దిదారుల సంఖ్య 12,53,065 అని తెలిపిన మంత్రి కూటమి ప్రభుత్వ పాలనలో లబ్దిదారుల సంఖ్య దాదాపు 90,000 పెరిగిందని తెలిపారు. ఈ కాలంలో ప్రిఆథరైజేషన్ ద్వారా ప్రభుత్వం అనుమతించిన వ్యయం 7.88 శాతం పెరిగిందని మంత్రి చెప్పారు.

ఉచిత వైద్య సేవలకు సంబంధించిన వ్యయం వివరాల్ని కూడా మంత్రి వెల్లడించారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఉచిత సేవల నిమిత్తం జూన్, 2024 నుండి సెప్టెంబరు 1, 2025 వరకు గణనీయంగా పెరిగి రూ.6,458 కోట్ల మేరకు ఉండవచ్చని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అన్నారు. బిల్లులు పరిశీలనలో ఉన్నాయని, వీటితో కలిపి కూటమి ప్రభుత్వ మొదటి 15 నెలల కాలంలోనే ఎన్టీఆర్ వైద్య సేవల ఖర్చు దాదాపు రూ.6,500 కోట్ల వరకు ఉంటుందని మంత్రి వివరించారు (గతంలో ఈ సేవలపై నెలవారీ ఖర్చు రూ.300 కోట్లకు పైగా ఉండగా, కూటమి హయాంలో



రూ.400 కోట్లకు పైగా ఉంటుంది)

# జగన్ కు కూల్చడం తప్పా.. నిర్మించడం తెలియదు

- మెడికల్ కళాశాలల విషయంలో వైసీపీ నాయకులవి డ్రామాలు
- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు
- 47వ డివిజన్ లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన దగ్గుపాటి
- నెలాఖరు లోపు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ పూర్తవుతుందన్న ఎమ్మెల్యే
- జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్య తరగతి వర్గాలకు మేలు.. ఎమ్మెల్యే దగ్గుపాటి





అనంతపురంఎల్లో సింగం

వైసీపీ అధినేత జగన్ రెడ్డికి కూల్చడాలు తప్ప.. నిర్మించడాలు తెలియవని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కామెంట్ చేశారు. నగరంలోని 47వ డివిజన్ పరిధిలోని రంగస్వామి నగర్ లో జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే స్థానికంగా ఎంత మేర రేషన్ కార్డులు పంపిణీ చేశారన్న విషయాన్ని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరంలో 71, 867 రేషన్ కార్డులు ఉండగా.. ఇప్పటికే 45శాతం వరకు పూర్తైందని.. మిగిలిన వారికి నెలాఖరులోపు పూర్తి చేస్తామని తెలిపారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ విజన్ తో మొత్తం డిజిటలైజేషన్ చేస్తున్నారన్నారు. ఎక్కడా అవినీతికి తావు లేకుండా అంతా డిజిటలైజేషన్ ఉంటుందన్నారు. దీపావళి కానుకగా ప్రధానమంత్రి మోడీ జీఎస్టీ తగ్గించారన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీని రెండింటికి తగ్గించారన్నారు. ప్రస్తుతం 5, 18 శాతం మాత్రమే జీఎస్టీ స్లాబ్ లు ఉంటాయన్నారు. పేద మధ్యతరగతి వర్గాలు వాడే వస్తువుల మీద జిఎస్టి పూర్తిస్థాయిలో తగ్గించారన్నారు. మరికొన్నింటి మీద 18 నుంచి 5శాతానికి తగ్గించినట్లు చెప్పారు. దీనివలన ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుందని.. ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుందన్నారు. ప్రభుత్వం మెడికల్ కళాశాలను ఎక్కడా ప్రైవేటైజేషన్ చేయలేదని స్పష్టం చేశారు. వైసీపీ నాయకులు గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకొచ్చిన మెడికల్ కళాశాలల మెడికల్ కళాశాలను ఎక్కడా ప్రైవేటైజేషన్ చేయలేదని స్పష్టం చేశారు. వైసీపీ నాయకులు గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకొచ్చిన మెడికల్ కళాశాలల నిధులను పక్కదారి పట్టించారన్నారు. ఎక్కడకక్కడ అసంపూర్తిగా భవనాలు నిర్మించారన్నారు. వాటికి కనీసం బిల్లులు కూడా చెల్లించని పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పిపిపి మోడల్లో మెడికల్ కళాశాల నిర్మించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇది మొత్తం ప్రభుత్వం చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు. పిచ్చి తుగ్లక్ పాలనతో ఐదేళ్లపాటు ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి చేశారని.. మొత్తం 11లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి పోయారన్నారు. లిక్కర్ స్కామ్ లో వచ్చిన డబ్బులు అలాగే ప్రజల సొమ్ముతో సినిమాలు తీశారంటూ విమర్శలు చేశారు. విశాఖ ఋషికొండపై 500కోట్ల ప్రజా సొమ్ముతో ప్యాలెస్ నిర్మించుకున్నారన్నారు. ఐదేళ్లలో ఒక్క ఇండస్ట్రీ కూడా తీసుకురాలేదని విమర్శలు చేశారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయన్నారు. రానున్న 15 నెలల్లో ఏపీని ప్రపంచంలోనే నెంబర్-1 నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ తహసిల్దార్ హరికుమార్, పార్లమెంట్ అంగన్వాడి అధ్యక్షురాలు, క్లస్టర్ ఇంచార్జ్ దలవాయి రమాదేవి, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, టిడిపి నాయకులు నరేంద్ర చౌదరి, దాడి శ్రీనివాసులు, చేపల హరి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జిందాల్ నిర్వాసితుల ఫిర్యాదు పై హైదారాబాద్ లో ST కమీషన్ విచారణ

## పేద గిరిజన,హరిజన రైతుల న్యాయపోరాటాన్ని హేళన చేయొద్దు

స్థానిక బొడ్డవర లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు పత్రికా విలేకరుల తోసమావేశమయ్యారు.ఈ సందర్భం గా మాట్లాడుతూ జిందాల్ భూ నిర్వాసితుల ఉద్యమం గల్లి నుండి ఢిల్లీ కి చేరింది అని అన్నారు. జిందాల్ నిర్వాసితులు తమ భూములు తమకి అధికార పూర్వకంగా బదిలీ చేయాలి అంటూ ఈ నెల 10 వ తారిఖు న జరిగిన జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమం తెలియజేసారు అని తెలిపారు. అదే విధంగా జాతీయ గిరిజన కులాల కమీషన్ ను ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ నెల 19 న తనని మరియు తనతో పాటు ఫిర్యాదు చేసిన మరికొంత మందిని హైదరాబాద్ కి విచారణ కు పిలవడం జరిగింది అని అన్నారు. విచారణకు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ దాట్ల కీర్తి , తహసీల్దార్ శ్రీనివాసరావు హాజరయ్యారు. అయితే, జిల్లా కలెక్టర్ హాజరు కావలసినప్పటికీ రాకపోవడంపై కమిషన్ అసహనం వ్యక్తం చేసింది. ఇది గిరిజన హక్కులు, మానవ హక్కులకు సంబంధించిన అత్యంత ప్రాధాన్యమైన అంశమని, ఇలాంటి సందర్భంలో జిల్లా కలెక్టర్ హాజరు కావడం అవసరమని కమిషన్ స్పష్టం చేసిందని తెలిపారు. విచారణకు తనతో పాటు రైతులు దేవావరపు శ్రీరాములు, బంగారు వెంకటరమణ, జోగారావు, ఈశ్వరరావు, దేముడు పాల్గొన్నారని తెలిపారు. విచారణ లో కంపెనీ వారు ఒక ఎకరాకు ?2,00,500/- చెల్లించుటకు, భూమి కోల్పోయిన ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వుటకు, మరియు కంపెనీ లో వాటాలు,అలాగే ఇల్లు కోల్పోయిన వారికి %-% 10 సెంట్ల స్థలం లో 45 %వాన వీ% ఫ్లోర్ ఏరియా లో అన్ని వసతుల తో కూడిన %=�△=% కాలనీ లో ఇల్లు,ఇల్లు పోయినా ఇంటికి ఒక ఉద్యోగం మరియు కనీస వేతనాలు ఇలా జిందాల్ భూ నిర్వాసితులు ఎదుర్కొన్న పలు అన్యాయాలు కమీషన్ ముందు ఉంచాను అని తెలిపారు. ఈ విషయాల పై రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ను అడగగా సరైన వివరణ ఇవ్వలేకపోయారు అని తెలిపారు. కమీషన్ తమ ఫిర్యాదును చాలా నిశితంగా పరిశీలిస్తుంది అని త్వరలోనే ,కమీషన్ రైతుల సమస్య పట్ల సానుకూలంగా స్పందిస్తుంది అని అన్నారు. విచారణ లో ఒక ముఖ్య మైన విషయం లేవనెత్తారు అని తెలిపారు 2005 లో జిందాల్ కి మరియు ఎన్రాక్ అనే కంపెనీ కి అనుమతులు ఇచ్చారు అని తెలిపారు, అన్రాక్ కంపెనీ మాత్రం ఒరిస్సా నుండి బాక్సైట్ దిగుమతి చేసుకుని విజయవంతం గా కంపెనీ పెట్టి ఉద్యోగాలు ఇస్తే, అదే జిందాల్ కంపెనీ మాత్రం బాక్సైట్ లేదు అని కట్టుకథలు చెప్పింది అని అన్నారు. అల్యూమినియం కంపెనీ తో పాటు 90MWపవర్ ప్లాంటు కి కూడా అనుమతి ఇచ్చింది అని తెలిపారు. కనీసము పవర్ ప్లాంటు పెట్టి ఉంటే ఉద్యోగాలు వచ్చి ఉండేవి అని అన్నారు. జిందాల్ కి కంపెనీ పెట్టె ఉద్దేశం లేదని, ఇది కేవలము గిరిజన హరిజన రైతుల ను మోసం చేయడమే అని అన్నారు. ఈ విషయానికి రెవిన్యూ డివిజనల్ అధికారి వారు నెలకి 11,600రూపాయిలు ఇస్తున్నారని వివరణ ఇవ్వగా రఘు రాజు కలుగజేసుకుని కంపెని పెట్టి ఉంటి నెలకి 30 నుండి 40 వేల జీతం వచ్చేది అని కమీషన్ కి తెలియజేశాము అని తెలిపారు.ఉద్యోగాల పేరు తో ట్రైనింగ్ కి కొడుకులను పర్లాకిమిడి పంపించి,తండ్రుల కి జీతం ఇచ్చారు అని తెలిపారు. ఉద్యోగాలు కల్పించాకుండానే రిటైర్ అయినట్లు ప్రకటించారు అన్న విషయం కమీషన్ ముందు ఉంచగా కమీషన్ ఆశ్చర్య పోయింది అని తెలిపారు. జిందాల్ చేసిన ప్రతీ మోసమునకి సంభందించిన పత్రాలు,పోలిసుల దౌర్జన్యము, కంపెనీ %జీజదీ% ల తో పంటలు చెట్లు నాశనం చేయుట కి సంభందిచిన ఫోటో లు కమీషన్ ముందు ఉంచారని తెలిపారు. ఫోటో లు చూసి విస్తుపోయిన కమీషన్ హాజరు అయిన అధికారుల ను వివరణ కోరగా సరి అయిన సమాధానం ఇవ్వలేకపోయినట్లు తెలిపారు. జంతర్ మంతర్ నిరసన తర్వాత రాష్ట్రం అంతా జిందాల్ విషయం పై చర్చించుకుంటున్నారు అని తెలిపారు. అధికారులు కంపెనీ తరపున మాట్లాడటం దురదృష్టం అని తెలిపారు. అధికారులు ఇక్కడ జరుగుతున్న విషయం పై వాస్తవ నివేదికలు ఇస్తున్నారో లేదో అనుమానం గా ఉంది అని అన్నారు. వాస్తవ నివేదిక ఇచ్చి ఉంటే ఈ పరిస్థతి ఉండేది కాదు అని రైతులకి ఎప్పుడో న్యాయం జరిగేది అని అన్నారు. అవకాశం ఉంటే జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో జిందాల్ నిర్వాసితుల విషయాన్ని లేవనెత్తుతాను అని అన్నారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ జిందాల్ నిర్వాసితుల జంతర్ మంతర్ నిరసన తర్వాత రాష్ట్రం అంతా




జిందాల్ విషయం పై చర్చించుకుంటున్నారు అని తెలిపారు. అధికారులు కంపెనీ తరపున మాట్లాడటం దురదృష్టం అని తెలిపారు. అధికారులు ఇక్కడ జరుగుతున్న విషయం పై వాస్తవ నివేదికలు ఇస్తున్నారో లేదో అనుమానం గా ఉంది అని అన్నారు. వాస్తవ నివేదిక ఇచ్చి ఉంటే ఈ పరిస్థతి ఉండేది కాదు అని రైతులకి ఎప్పుడో న్యాయం జరిగేది అని అన్నారు. అవకాశం ఉంటే జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో జిందాల్ నిర్వాసితుల విషయాన్ని లేవనెత్తుతాను అని అన్నారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ జిందాల్ నిర్వాసితుల కి సహకరిస్తున్న నాయకుల పై పోలీసులు జులుం ప్రదర్శించడం తగదు అని అన్నారు. పోలీసులు నాయకుల కి ఫోన్ లు చేయడం,ఇళ్ళకి రావడం బెదరించడం చేయడం తగదు అని అన్నారు. జంతర్ మంతర్ నిరసన కి ఢిల్లీ కి వెళ్ళడానికి కూడా రైతులు భయపడుతూ కొందరు విజయనగరం,కొందరు అనకాపల్లి,కొందరు విశాఖపట్నం నుండి దొంగతనం గా వెళ్ళాల్సిన పరిస్థితి వచ్చింది అని అన్నారు.పోలీసులు %వాజ/రూ% పేద రైతుల ను అన్యాయం గా ఇబ్బందులకి గురి చేస్తున్నారని వారి హక్కులు కాపాడాల్సిన భాద్యత నియోజక వర్గ నాయకుల పై ఉంది అని అన్నారు. జిందాల్ నిర్వాసితుల పై హేళన చేయడం చేయడం తగదు అని అన్నారు. నిర్వాసితులు తమ భూములు పోయి , తమ భవిష్యత్తు పోయి గత మూడు నెలలు గా తమ పనులు వదులుకుని నిరసన తెలుపున్నారని, అటువంటి వారికి సహాయం చేయాలి కానీ హేళన చేయకూడదు అని అన్నారు. పోలీసులు ఎంత భయపెట్టినా ఈ ఉద్యమము ఇక్కడితో ఆగదు న్యాయం జరిగే వరకూ పోరాడుతాము అని అన్నారు.అదే విధంగా ప్రజాభిప్రేయ సేకరణ జరగకుండా ఏర్పాటు చేయదలచిన %మీావీజు% పార్క్ ల కు వ్యతిరేకంగా ప్రజలు తీర్మానాలు కోరితే అక్కడ సెక్రెటరి లను మార్చడం చాలా అన్యాయం అన్నారు. అధికార యంత్రాంగం మొత్తం కంపెనీ కి వత్తాసు పలుకుతుంది అని అన్నారు. ఈ రాష్ట్రం లో ఎక్కడ భూములు కావాలి అన్నా, పేద ,దళిత,గిరిజన భూములు మాత్రమే పోతున్నాయి అని అన్నారు, ప్రజాప్రతినిధుల భూములు ఎక్కడా పోవడం లేదు అని అన్నారుప్రజాప్రతినిధుల భూములు ఎక్కడా పోవడం లేదు అని అన్నారు, , ఆశ్చర్యంగా వారి భూముల పక్కగుండా జాతీయ రహదారులు వస్తున్నాయి అని అన్నారు. పోలీసులు ,అధికారులు, ప్రజాప్రతినిధులు పేద ,గిరిజన ,హరిజన రైతుల పట్ల నిలబడాలి అని అన్నారు. కమీషన్ రైతుల ఫిర్యాదు ని నిశితంగా పరిశీలిస్తోంది అని త్వరలో నే న్యాయం జరుగుతుంది, త్వరలో నే కమీషన్ రైతుల ను కలవబోతున్నట్లు తెలిపారు.

# అనంతపురం నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించండి

- కలెక్టర్ ఓ.ఆనంద్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి
- నూతన కలెక్టర్ తో ఎమ్మెల్యే మర్యాదపూర్వక భేటి
- పలు అంశాలపై చర్చించుకున్న కలెక్టర్, ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం ఎల్లో సింగం

అనంతపురం అర్బన్ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించాలని నూతన కలెక్టర్ ఓ.ఆనంద్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. నాలుగు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ గా వచ్చిన ఓ.ఆనంద్ ను ఎమ్మెల్యే దగ్గుపాటి మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ కు వెళ్లి పుష్పగుచ్చాలు అందజేసి, శాలువతో ఘనంగా సత్కరించారు. జిల్లాకు ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. అనంతరం నగరంతో పాటు నాలుగు పంచాయతీల పరిధిలోని అంశాల గురించి చర్చించారు. ముఖ్యంగా జిల్లా కేంద్రం కావడంతో ఇక్కడ సామాజిక, ఆర్థిక, వ్యాపార ఇతర అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కలెక్టర్ ఆనంద్ దృష్టికి తీసుకెళ్లారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నడిమి వంక, మరువ వంకల ప్రొటెక్షన్ వాల్స్, రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు వంటి వాటిని కలెక్టర్ కు వివరించారు. అలాగే ప్రస్తుతం డంపింగ్ యార్డ్ లో చెత్తను తొలగించే ప్రక్రియ గురించి కూడా మాట్లాడారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు మీ సహకారం కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. అన్ని అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అందరం కలిసి జిల్లా కేంద్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదామని కలెక్టర్ ఆనంద్ తెలిపారు.

# జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగాల్సిన శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల

సింగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిది:-

విజయనగరం జిల్లా కలెక్టర్గా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్.రాం సుందర్ రెడ్డిని విజయనగరం జిల్లా కేంద్రంలో గల కలెక్టర్ కార్యాలయంలో ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసిననంతరం వారికి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలపడం జరిగింది. విజయనగరం జిల్లాను ప్రగతిపదంలో నడిపిస్తూ, శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధికీ తమ సహాయ సహకారాలు అందించాలని కోరినట్లు ఎమ్మెల్యే కోళ్ల తెలిపారు

# స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్



నందిగామ, సెప్టెంబర్ 20: ఎల్లో సింగం

మండలం లో మునగచర్ల గ్రామంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య వారు గ్రామ ప్రజలతో కలసి శుభ్రత కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు.ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "స్వచ్ఛమైన వాతావరణమే ఆరోగ్యకరమైన జీవనానికి పునాది. ప్రభుత్వం చేపడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం కావాలని" పిలుపునిచ్చారు. ప్రజలు తమ ఇళ్ల చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, చెత్తను సక్రమంగా నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలని సూచించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు,ప్రజా ప్రతినిధులు,అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని మునగచర్లను పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిద్దేందుకు సంకల్పం వ్యక్తం చేశారు.

# చర్ల మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలి

## భద్రాచలం డ్యూటీషియల్ జడ్జి శివ నాయక్ కి. పి. వై.ఎల్.జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్ వినతిపత్రం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

చర్ల మండలం ఏజెన్సీ ప్రాంతం కావడం కారణంగా ఆదివాసీలు ప్రజలు ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు కట్టుకోనీ చదివించే స్తోమత లేదని చదువులు మధ్యలోనే ఆపుతున్నారని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ భద్రాచలం జడ్జి శివ నాయక్ కి.పి వై.ఎల్. ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ముసలి సతీష్ వినతి పత్రం అందజేయడం జరిగింది అనంతరం ముసలి సతీష్ మాట్లాడుతూ చర్ల పీఎంహెచ్ పోస్ట్మెట్రిక్ బాలికల హాస్టల్ లో సీసీ కెమెరాలు సెక్యూరిటీ గార్డ్ గోడకి పెంచింగ్ కూడా లేక విద్యార్థినీలకు రక్షణ లేకుండా పోయిందని చర్ల మండల కేంద్రంలో ఉన్న గిరిజన గర్ల్స్ హై స్కూల్ హాస్టల్ భవనం శిథిల వ్యవస్థలో ఉందని తక్షణమే కొత్త బిల్డింగ్ ఏర్పాటు చేయాలని లింగాపురం పాడు గ్రామంలో విద్యార్థినీలకు విద్యార్థులకు ఉపయోగం లేని హాస్టల్ బిల్డింగు కట్టించి ప్రభుత్వ సొమ్మును ప్రజల సొమ్మును వృధా చేస్తున్నారని తరతరాలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం యువజన సంఘాలు విద్యార్థి సంఘాలు పోరాటాలకు చేసి అనేకమంది విద్యార్థి సంఘాల నాయకులు ప్రాణాలర్పించారని పాలకులు ఎలక్షన్లో వచ్చినప్పుడు డిగ్రీ కాలేజీ కట్టిస్తాం మాకు ఓట్లు వేసి గెలిపించండి అని మాట ఇస్తున్నారు కానీ ఆ మాట నెరవేర్చుకోవడంలో ఎమ్మెల్యేలు మంత్రులు పాలకులు విఫలమయ్యారని ఆయన అన్నారు ఈ సందర్భంగా భద్రాచలం జడ్జి శివ నాయక్ మాట్లాడుతూ కలెక్టర్ తో మాట్లాడతానని చెప్పి హామీ ఇచ్చారు హామీ ఇచ్చిన భద్రాచలం జడ్జి సార్ కి పి వై ఎల్ ప్రగతిశీల యువజన సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రేషన్ లెక్క.... ఇక పక్కా!

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ప్రజా పంపిణీ వ్యవస్థలో జరిగే అవకత వకలను అరికట్టేందుకు ప్రభుత్వం కొత్త గా ఈ పోస్ యంత్రాన్ని ప్రవేశపెట్టింది. ఏ రోజు ఎంత మేర సరుకులు పంపిణీ జరిగింది..మిగులు స్టాక్ తదితర వివ రాలను ఉన్నతాధికారులకు తెలియ జేసేలా ఇది పనిచేస్తుంది.దీంతో పార దర్శకత పెరుగుతుందని లబ్ధిదారులు అభిప్రాయపడుతున్నారు.



**తీరనున్న సమస్యలు**

గతంలో డిపోల్లో సరుకులు ఏ మేర నిల్వలు ఉన్నాయి అనే విషయం దుకాణదారులు నివేదికలు ఇస్తే గాని పౌరసరఫరాల శాఖకు తెలిసేది కాదు. ఇటీవల వరకు డీలర్లకు ఇచ్చిన యం త్రాలు 4జీ స్థాయిలో ఉండేవి. నేడు 5జీ సిమ్ లు ఇచ్చారు. కొత్త వాటిలో టచ్ స్క్రీన్ ఉంటుంది. కీబోర్డ్ చరవాణిలా ఉంటుంది. స్మార్ట్ కార్డులు స్వైప్ చేసేం దుకు ఇందులో అవకాశం కల్పించారు. చాలాచోట్ల సిగ్నల్స్ అందక సరుకులు ఇవ్వడంలో డీలర్లు ఇబ్బంది పడాల్సి వచ్చేది. ఆ సమస్యలు ఇక ఉండవని అధికారులు చెబుతున్నారు.వేలిముద్ర లు పడని వారికి సరుకులు పంపిణీ చే యడానికి వేరే అధీకృత వ్యక్తుల వేలి ముద్రలు తీసుకునేవారు. ప్రస్తుతం కను పాప ఆధారంగా పంపిణీ చేయొచ్చు...

**ఇబ్బందులు ఉండవు**

చౌక డిపో డీలర్లకు ప్రభుత్వం అందజే సిన ఈ పోస్ యంత్రాల వల్ల ఇంతవర కు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కా రమవుతాయి.సాంకేతిక పరమైన ఇబ్బందులు తగ్గుతాయి. వీటిని ఉప యోగించే విధానంపై దుకాణదారులకు శిక్షణ ఇచ్చామని బొబ్బిలి




పౌర సరఫ రాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ రెడ్డి సాయికృష్ణ శనివారం ఎల్లో సింగం ప్రతి నిధికి తెలిపారు...

# గోకులం షెడ్డును సందర్శించి మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపు నిచ్చిన ప్రభుత్వ విప్.



నందిగామ, సెప్టెంబర్ 20: ఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం నాడు నందిగామ మండలంలోని మునగచర్ల గ్రామంలో ఉన్న చంద్రన్న సామూహిక గోకులం (అనిమల్ హాస్టల్) షెడ్డును సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గోకులం ఆవరణలో ఒక మొక్కను నాటి, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.చంద్రన్న సామూహిక గోకులం పథకం కింద నిర్మించిన ఈ షెడ్డు, గ్రామీణ ప్రాంతాల్లో పశువుల సంరక్షణ మరియు పాల ఉత్పత్తి పెంపును ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది. ఎమ్మెల్యే సౌమ్య షెడ్డు సౌకర్యాలను పరిశీలించి, స్థానిక రైతులు మరియు పశుపాలకులతో మాట్లాడారు. "పశుసంవర్ధన మరియు పర్యావరణ సంరక్షణ రెండూ మన గ్రామీణ అభివృద్ధికి కీలకం. ఎమ్మెల్యే సౌమ్య షెడ్డు సౌకర్యాలను పరిశీలించి, స్థానిక రైతులు మరియు పశు పాలకులతో మాట్లాడారు. "పశుసంవర్ధన మరియు పర్యావరణ సంరక్షణ రెండూ మన గ్రామీణ అభివృద్ధికి కీలకం. ఈ గోకులం షెడ్డు ద్వారా స్థానికులు ఎక్కువ ప్రయోజనాలు పొందాలి" అని ఆమె అన్నారు.మొక్క నాటడం సందర్భంగా తంగిరాల సౌమ్య తో పాటు గ్రామ సర్పంచ్ పంగులూరి నరసింహారావు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జ అజయ్, డీసీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, కూటమి నేతలు,స్థానిక నాయకులు,అధికారులు మరియు గ్రామవాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పర్యావరణ అవగాహనను పెంచడంతో పాటు, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో భాగంగా జరిగింది.

# మొక్కలు నాటండి కాలుష్యాన్ని నివారించండి



సీతంపేట సెప్టెంబర్ 20(ఎల్లో సింగం)

ప్రభుత్వ కార్యాలయాలు ఖాళీ ప్రదేశాలలోమొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలనిసీతంపేట ఎంపీడీవో బీబీ మిశ్రా స్పష్టం చేశారు.శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలోభాగంగా సీతంపేట సచివాలయ కార్యాలయఆవరణలో మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలోడిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ సీతంపేట సర్పంచ్ కళావతి పాల్గొన్నారు

# కృష్ణాజలాల్లో ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి హక్కులను కాపాడాలి

**- కె.ఆర్.ఎం.బి. ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి త్వరగా మార్చాలి**

**- కె.ఆర్.ఎం.బి. ఛైర్మన్ బి.పి.పాండేకు విజ్ఞప్తి చేసిన రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రతినిధులు**

ఆంధ్రప్రదేశ్ లోని పులిచింతల ప్రాజెక్టును ఈరోజు ఉదయం కృష్ణానదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్ బి.పి. పాండే సందర్శించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నుంచి సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లు చిట్టూరి సుభాష్, దేవినేని సత్యనారాయణ తదితరులు ఆంధ్రప్రదేశ్ రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పూర్తి వివరాలతో వినతి పత్రం ఆంధ్రప్రదేశ్ రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పూర్తి వివరాలతో వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఇదే విషయమై ఈరోజు సాయంత్రం విజయవాడ లోని సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన 811 టి.ఎం.సి.ల కృష్ణాజలాల్లో విభజిత ఆంధ్రప్రదేశ్ కు 512 టి.ఎం.సి.లు, తెలంగాణకు 299 టి.ఎం.సి.లు ఒప్పందం చేసుకుని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తుది తీర్పు వచ్చేవరకు ఆంధ్రప్రదేశ్ కు 66 శాతం, తెలంగాణకు 34 శాతం ప్రస్తుతం వాడుకుంటున్నామని, బ్రిజేష్ ట్రిబ్యునల్ వాదనల సందర్భంగా పైన ఉన్న తెలంగాణ ప్రభుత్వం క్యాచ్మెంట్ ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి 904 టి.ఎం.సి.లు ఇవ్వాలని కోరటం చాలా దారుణమని ఇవి ఎలాట్మెంట్లుగా మారితే ఆంధ్రప్రదేశ్ లోని అన్ని రకాల అనుమతులు ఉన్న శ్రీశైలం దిగువన ఎస్.ఆర్.బి.సి. 2 లక్షల ఎకరాలు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద 15 లక్షల ఎకరాలు, ప్రకాశం బ్యారేజ్ కింద 13 లక్షల ఎకరాలు కలిపి మొత్తం 30 లక్షల ఎకరాలకు సాగునీరు రాక బీడుబారి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణాజలాల్లో ఆంధ్రప్రదేశ్ కు 66 శాతం, తెలంగాణకు 34 శాతం వాటా యదాతథంగా కొనసాగించాలని, అట్లాగే ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం ప్రస్తుత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల ఉమ్మడి నిర్ణయం మేరకు కృష్ణానదీ యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ లోని అమరావతిలో ఏర్పాటు చేయటానికి త్వరగా చర్యలు తీసుకోవాలని, అట్లాగే నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ కు సాగర్ డ్యామ్ వరద జలాలను త్రాగునీటి చెరువులు నింపుకోవటానికి ప్రస్తుతం నీటి సరఫరా సంతృప్తికరంగా జరుగుతోందని, ఈ నీటి విడుదల గడువును వచ్చే నెల 20 వరకు పెంచటానికి చర్యలు తీసుకోవాలని కె.ఆర్.ఎం.బి. ఛైర్మన్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్.ఎం.బి. మెంబర్ కమలకుమార్ జనగిద్ధి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. శ్రీనివాసరావు, పులిచింతల ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.గుణకరరావు తదితరులు పాల్గొన్నారు. మొట్టమొదటిసారి పులిచింతల డ్యామ్ కు విచ్చేసిన నూతన కె.ఆర్.ఎం.బి. ఛైర్మన్ బి.పి.పాండేను సాగునీటి సంఘాల ప్రతినిధులు దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.



# స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

**- అనంతపురం నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా మారుస్తున్నాం**

**- కార్యక్రమంలో పాల్గొన్న భవానీ రవికుమార్, వెంకటశివుడు యాదవ్**

**- 500మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**- నగర పరిశుభ్రతలో ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి**

అనంతపురం ఎల్లో సింగం

అనంతపురం నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మూడవ శనివారం సందర్భంగా నగరంలోని సూర్య నగర్ రోడ్ లో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవానీ రవికుమార్, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, మున్సిపల్ కమిషనర్ బాలా స్వామి, ఇతర అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ముందుగా నగరంలో పరిశుభ్రత పచ్చదనంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత డివైడర్ల మధ్యలో మొక్కలు నాటారు. మొత్తం నగరంలో పరిశుభ్రత పచ్చదనంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత డివైడర్ల మధ్యలో మొక్కలు నాటారు. మొత్తం ఇవాళ ఒక్కరోజు 500 మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని అధికారులు ప్రజలతో ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని.. ఇందులో భాగంగా ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం సాగుతోందన్నారు. నగర పరిశుభ్రతలో ప్రజలు సహకరిస్తేనే సాధ్యమవుతుందన్నారు. చెత్త రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వేయవద్దని తడి, పొడి చెత్త వేరువేరుగా మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. ఏడాది కాలంలోనే నగరంలో 95శాతం ప్లాస్టిక్ ని నిరోధించామని.. ఆరు నెలలుగా మున్సిపల్, విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరాన్ని పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా మారుస్తామని.. ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోటిడిపిరాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, అనంతపుంం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడుకోనంకి గంగారామ్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, పోతుల లక్ష్మీనరసింహులు, పిఎల్ఎన్ మూర్తి, కడియాల కొండన్న, బొమ్మినేని శివ, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, టిడిపి సీనియర్ నాయకుడు సింగవరం రవి, మాజీ కార్పొరేటర్ రాజారావు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ కుమార్, టిడిపి నాయకులు తమ్మినేని శ్రీవర్ధన్, గోపాల్ గౌడ్, రూపనగుడి రవి రాయల్, దాడి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.
.



# బోర్ వెల్స్ అసోషియేషన్ కు ప్రత్యేకంగా భవన్ ఏర్పాటు చేస్తాం

**- శ్రీవెంకటేశ్వర బోర్ వెల్స్ అసోషియేషన్ ని అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- చనిపోయిన కార్మికుని కుటుంబానికి 3లక్షల ఆర్థిక సాయం**

**- ఎక్కడ ఏ కష్టం వచ్చినా వీరు ముందుంటు న్నారన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అసోషియేషన్ భవన్ నిర్మిస్తామన్న ఎమ్మెల్యే**

అనంతపురం ఎల్లో సింగం

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు శ్రీ వెంకటేశ్వర బోర్ వెల్స్ అసోషియేషన్ కు ప్రత్యేకంగా భవన్ నిర్మిస్తామని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం నగరంలోని శాంతి నగర్ బోర్డ్ లో వడ్డే యూనియన్, శ్రీ వెంకటేశ్వర బోర్ వెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇటీవల మరణించిన కార్మికుడు మహేష్ కుటుంబానికి అధ్యక్షుడు మారెప్ప, ఉపాధ్యక్షుడు వెంకటనారాయణ, సెక్రటరీ కదిరప్ప, జాయింట్ సెక్రటరీ బెల్లపు కొండ వెంకటేశులు, ట్రెజరర్లు కుమార్, బాల అంకన్న ఆధ్వర్యంలో 3లక్షల రూపాయలు ఆర్థిక సాయం చెక్కును ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బోర్ వెల్స్ అసోసియేషన్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ అసోషియేషన్ 19ఏళ్ల క్రితం ఏర్పడిందని.. అప్పటి నుంచి తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా పని చేస్తోందన్నారు. కరోనా సమయంలో పేదలకు కూరగాయరలు, నిత్యవసరాలు అందజేశారన్నారు. నడిమివంక పొంగి వరదలు వచ్చిన సమయంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేశారన్నారు. ఎవరికి కష్టం ఉన్నా వీరు సాయం అందిస్తున్నారన్నారు. ఇప్పుడు కార్మికుల పక్షాన నిలబడటం హర్షించదగ్గ విషయమన్నారు. వడ్డెర్ల కులవృత్తుల సమస్యల పరిష్కార విషయంపై అసెంబ్లీలో చర్చిస్తామన్నారు. ఈ అసోషియేషన్ కు స్థలంతో పాటు ఒక భవనం నిర్మించాలని కోరారని.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారులతో మాట్లాడి త్వరలోనే దీనిని నిర్మిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, టిడిపి అంగన్వాడి పార్లమెంట్ అధ్యక్షురాలు దలవాయి రమాదేవి, డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, బోర్ వెల్ అసోసియేషన్ సభ్యులు కిషోర్, చిన్న వెంకటరాముడు, శ్రీనివాసులు, వెంకటేష్, పోలన్న, రమేష్, రాము వడ్డెర్ల కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు అండగా ప్రభుత్వం : మంత్రి వివేక్

**- దళిత జర్నలిస్ట్ ఫోరం డిమాండ్స్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా : వెన్నెల గద్దర్**

**- మంత్రిని శాలువాతో, సన్మానించి న వ్యవస్థాపకులు కాశపోగు జాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : దళిత జర్నలిస్ట్ ఫోరం డిమాండ్స్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలన్నీ పరిష్కారం అయ్యే విధంగా చూస్తారని, కార్మిక శాఖ మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం హైదరాబాదు రవీంద్ర భారతి లోని దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభలకు మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మరి అదే విధంగా సంస్కృతిక శాఖ సారథి చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మేడి రమణ, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, దళిత జర్నలిస్ట్ ఫోరం గౌరవ సలహాదారులు కృష్ణారెడ్డి, ఏఐసీసీ నాయకుడు కేతూరి వెంకటేష్, దరువు ఎల్లన్న, ఉస్మానియా యూనివర్సిటీ నాయకుడు ప్రసాద్, దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్, దళిత జర్నలిస్టు ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రత్నకుమార్ రాష్ట్ర నాయకులతో కలిసి, మంత్రి వివేకు దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్, దళిత జర్నలిస్టు ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రత్నకుమార్ రాష్ట్ర నాయకులతో కలిసి, మంత్రి వివేకు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి కాక వెంకటస్వామి ఎంతో అభివృద్ధి చేశారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా తను కూడా దళిత జాతి అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు తను అండగా ఉంటారని ఏ అవసరం ఉన్న తనను సంప్రదించాలని తెలిపారు. వెన్నెల గద్దర్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, నిష్పక్షపాతంగా వార్తలు రాస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరేవేసే కలం యోధులందరికీ, దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలో విలేకరుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జర్నలిస్టులను మెమొంటోస్ తో ఘనంగా సత్కరించారు. మంత్రి వివేక్ జర్నలిస్టులకు బ్యాగులను అందజేశారు. జాతీయ అధ్యక్షుడు కాశపోగు జాన్, కమిటీ సభ్యులతో కలిసి




ముఖ్య అతిథులను ఘనంగా శాలువా మమెంటోస్ తో ఘనంగా సన్మానించారు. దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు ప్రతి ఒక్కరిని శాలువతో సన్మానించి, మెమొంటో, సర్టిఫికెట్, బ్యాగ్ లను అందజేశారు. కళాకారుల ఆటపాటలు ఎంతో చైతన్యాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం తెలుగు రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్, తెలంగాణ వర్కింగ్ కార్యదర్శి ధనుష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, జగత్ ప్రకాష్, యాదగిరి, కర్రోళ్ల అన్నమ్మ, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, సీనియర్ జర్నలిస్టు వార్త రాములు, కార్యవర్గ సభ్యులు రఘురాజు, యాదగిరి, శ్రీకాంత్, రాయుడు, వివిధ జిల్లాల దళిత జర్నలిస్ట్ లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన

## సింగరేణి సంస్థ డైరెక్టర్ ఎం. తిరుమలరావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి జిఎం కార్యాలయం నందు డైరెక్టర్ (ఈ అండ్ ఎం), ఎం. తిరుమల రావు సమీక్ష నిర్వహించారు. వారు సింగరేణి నందు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా కొత్తగూడెం ఏరియాను సందర్శించడం జరిగింది ముందుగా వారిని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కొత్తగూడెం ఏరియా తరపున పూల మొక్క మరియు శాలువాతో ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల శాఖాధిపతులు, అధికారులు వారిని పరిచయం చేసుకున్నారు. అనంతరం కొత్తగూడెం ఏరియా లోని (ఈ అండ్ ఎం) విభాగంలోని అధికారులు మరియు సూపర్వైజర్లు ఎంతమంది పనిచేస్తున్నారు మరియు ఇంకా ఎంతమంది వేకెన్సీ ఉంది అని సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో ప్రతి ఒక్కరూ అంకితభావం పనిచేసి, సంస్థ పురోభివృద్ధిలో భాగస్తులు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిఎం తో పాటు ఎస్ ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ



రాజు, డీజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డీజీఎం (ఐఈడి) ఎన్. యోహాన్, డిజిఎం(ఈ అండ్ ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టోఫర్, మరియు కొత్తగూడెం ఏరియా ఇతర విభాగాల అధిపతులు, (ఈ అండ్ ఎం) అధికారులు పాల్గొన్నారు.

# గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న నాగా సీతారాములు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు కు ప్రతిష్టాత్మక గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు-2025 వరించింది. 3తరాల నుండి కాంగ్రెస్ పార్టీ నేపథ్యమున్న కుటుంబంలో జన్మించిన నాగా సీతారాములు 1989లోనే ఎన్.ఎస్.యు.ఐ ఖమ్మం జిల్లా జనరల్ సెక్రటరీగా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన నాగా సీతారాములు యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, ఓబీసీ జిల్లా కన్వీనర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, టీపీసీసీ సభ్యులు, వంటి పదవులు నిర్వర్తించి నేడు టీపీసీసీ జనరల్ సెక్రటరీగా, యాదవ విద్యావంతుల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీ గోకుల కృష్ణ ట్రస్ట్ చైర్మన్, బీసీ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా సేవలందిస్తున్నారు. కోవిడ్ 19 సమయంలో లో తమ ఎన్ఎస్సార్ ట్రస్ట్ ద్వారా భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా ఏన్నో సేవలను అందించి, పార్టీలకు అతీతంగా ప్రజల మన్ననలు పొందారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదుతో పాటు, పార్టీ పిలుపు మేరకు రచ్చబండ, గడప గడప ప్రోగ్రామ్స్ ద్వారా పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేశారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్, బీజేపీ పాలనలో పార్టీ పిలుపు మేరకు పెట్రోల్, డిజిల్, నిత్యవసరాల వస్తువు ధరల పెరుగుదలపై ఎన్నో ధర్నాలు, నిరసనల చేసిన నాగా సీతారాములు రాహుల్ గాంధీతో పాటుగా భారత్ జోడో యాత్రలో భాగంగా మక్తల్ నుండి మహారాష్ట్ర శివాజీ టెంపుల్ వరకు 13 రోజులు 385 కిమీ, రెవంత్ రెడ్డి పాదయాత్ర, మల్లు భట్టి పాదయాత్రలో, సైకిల్ యాత్ర , ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రల్లో పాల్గొన్నారు. తన సామాజిక సేవల ద్వారా అందరివాడుగా ఉమ్మడి జిల్లా వాసులకు సుపరిచితుడిగా పేరు



తెచ్చుకున్నారు. మరోవైపు కాంగ్రెస్ నాయకుడిగా ప్రజాసేవ చేస్తున్నాడు. ఎల్లలు దాటిన ఆయన సేవలను గుర్తించిన ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్టీపీసీ ఇండియా) సంస్థ నాగా సీతారాములు ను గ్రేటర్ ఎక్స్ లెన్సీ అవార్డుకు చైర్మన్ చైతన్య జంగా ఎంపిక చేశారు. శుక్రవారం హైదరాబాద్లోని కంట్రీ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో ఎఫ్టీపీసీ ఇండియా సంస్థ చైర్మన్ చైతన్య జంగా తోపాటు సెక్రెటరీ వీఎస్ వర్మ, మీడియా చైర్మన్ కిరణ్ బేజాడీ, డైరెక్టర్ చంద్రశేఖర్, కంట్రీ క్లబ్ అధినేత రాజీవ్ రెడ్డి, అనుప్రసాద్ ల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. కాగా, ప్రతిష్టాత్మక గ్రేటర్ ఎక్స్ లెన్సీ అవార్డు అందుకున్న టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు ను పలువురు రాజకీయ నాయకులు, కొత్తగూడెం పట్టణ ప్రముఖులు అభినందించారు.

# పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పరిశుభ్రత

## ప్రజా ఆరోగ్యన్ని కాపాడగలం

### రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి):

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ పాడేరు అసెంబ్లీ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో జరిగిన స్వర్ణంధ్రా స్వచ్ఛనంధ్ర పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య శిభిరం కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యతిధిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పరిశుభ్రత ప్రజా ఆరోగ్యన్ని కాపాడగలమని ప్రజారోగ్యాన్ని కాపాడాలంటే పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంగా ఉండాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుధ్య కార్మికులు జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యం దృష్ట్యా మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోగాలు బారిన పడకుండా ఉండాలంటే మన చుట్టూ పక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని శుభ్రత, పారిశుధ్యం,పర్యయవరణ స్థిరత్వమే లక్ష్యంగా చేసుకోవాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమం దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, లాగిసపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, పి ఎ సి ఎస్ చైర్మన్ దప్పాడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# శరవేగంగా దసరా సరన్నవరాత్రుల వేడుకల ఏర్పాట్లు-కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ, (ఎల్లో సింగం ప్రతినిధి):

దసరా సరన్నవరాత్రుల వేడుకల ఏర్పాట్లలో ఎటువంటి లోపం ఉండరాదని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. రోడ్, వినాయకుని గుడి, వన్ టౌన్ ప్రాంతాలు పర్యటించి దసరా శరన్నవరాత్రుల వేడుకల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రపంచ వ్యాప్తంగా వచ్చే అమ్మవారి భక్తులకు ఎటువంటి లోపం ఉండరాదని, నగర పాలక సంస్థ వారు ఏర్పాటు చేసే వసతులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యం ఏ పాయింట్ల వద్ద కల్పిస్తున్నారు క్యూలైన్ల వద్ద సౌకర్యాలు, పారిశుధ్య నిర్వహణ, ఉచిత చెప్పుల స్టాండ్, మరుగుదొడ్ల పాయింట్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కన్వేయర్ బెల్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన మహిళలే

## శక్తివంతమైన కుటుంబానికి నాంది - ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

- చింతలపాలెం గ్రామంలో "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం లోపాల్గొన్నఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి,
- సమాజంలో మహిళల పాత్ర చాలా కీలకం,
- మహిళల ఆరోగ్యం, పోషకాహారం, మానసిక ఆరోగ్య ప్రాముఖ్యతపై అవగాహన,
- ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సేవలను ప్రజలందరూ స్వచ్ఛందంగా స్వదియోగం చేసుకోవాలి

శృంగవరపుకోట ఎల్లోసింగం ప్రతినిధి

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తోంది దానిలో భాగంగా శనివారం చింతలపాలెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలోఎస్.కోట శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల నిమ్మత్తం మహిళలు స్క్రీనింగ్ టెస్ట్ లు చేయుంచుకోవాలని తెలిపారు,వికసిత్ భారత్ కి ఆధారం ఆరోగ్యవంతమైన మహిళలే శక్తివంతమైన కుటుంబానికి కారణమని దేశ వ్యాప్తంగా ఆరోగ్య రూపు రేఖలను మార్చడమే లక్ష్యంగా దేశ వ్యాప్తంగా వైద్య మరియు ఆరోగ్య శిభిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని సమాజంలో మహిళల పాత్ర చాలా



కీలకంమని,ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సేవలను ప్రజలందరూ స్వచ్ఛందంగా స్వదియోగం చేసుకోవాలన్నారు మహిళల ఆరోగ్యం, పోషకాహారం, మానసిక ఆరోగ్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే విధంగా ఈ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్స్, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్స్ మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో రక్తదాతలకు సర్టిఫికెట్లు

## మంజూరు చేసిన జల్లి మధుసూదన్





చంద్రగిరి సెప్టెంబర్ 20(ఎల్లో సింగం)

ఈ రోజు తిరుపతి జిల్లా చంద్రగిరి మండల కేంద్రంలోని ఢిల్లీ ఫంక్షన్ హాల్ నందు, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మునిరాజా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ రక్తదాతలకు సర్టిఫికెట్లు మంజూరు చేశారు.ఈ సందర్భంగా జల్లి మధుసూదన్ మాట్లాడుతూ రక్తదానం మహాదానం. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించబడాలి. రక్తదానం ద్వారా ఎన్నో ప్రాణాలు రక్షించబడతాయి. ఇలాంటి శ్రేయోభిలాషి కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభినందనీయులు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు జరుగాలని ఆశిస్తున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్ ,ముని గంగిరెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# కొత్తపేట ఇంజనీరింగ్ కార్యాలయం నందు

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మద్దులూరి మాలకొండయ్య



కొత్తపేట(ఎల్లో సింగం)

కొత్తపేట గ్రామం జిల్లా పరిషత్ ఇంజనీరింగ్ కార్యాలయం ప్రాంగణం నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్యఆంధ్రప్రదేశ్ రాష్ట ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కొత్తపేట పంచాయతీ నందు పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటి, ప్రతిజ్ఞ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా ముందుస్తు జాగ్రత్త చర్యలో భాగంగా



ముందుస్తు జాగ్రత్త చర్యలో భాగంగా వ్యాధుల గురించి, దోమల గురించి అవగాహన కల్పిస్తూ, రోజు కొత్తపేట పంచాయతీ నందు పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటి, ప్రతిజ్ఞ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా ముందుస్తు జాగ్రత్త చర్యలో భాగంగా వ్యాధుల గురించి, దోమల గురించి అవగాహన కల్పిస్తూ, రోజు వారి తాగే నీళ్లు కాచి చల్లార్చిన నీళ్లు తాగాలని చెప్పారు. పరిసరాల పరిశుభ్రత, హ్యాండ్ వాష్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ గారు, అధికారులు, సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లంకమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించిన విక్కుర్తి

అవనిగడ్డ::యెల్లో సింగం న్యూస్



అవనిగడ్డలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న గ్రామ దేవతగా కొలువు తీరిన శ్రీ లంకమ్మ అమ్మ వారికి ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పూజలు నిర్వహించారు.శనివారం ఉదయం అమ్మ వారికి శ్రీనివాస్ పసుపు, కుంకుమ, చీరను సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటిన ఎంపీపీ




శృంగవరపుకోట ఎల్లో సింగం :-

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం మరియు మండల రెవెన్యూ కార్యాలయం గ్రామ సచివాలయాల పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమం నిర్వహించారు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం ఆవరణంలో ఎంపీపీ నీలం శెట్టి గోపమ్మ మొక్కలు నాటగా ఎంపీడీవో రమణయ్య, అధికారులు ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామాలు ఇల్లులు కాలనీలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం ఆవరణంలో ఎంపీపీ నీలం శెట్టి గోపమ్మ మొక్కలు నాటగా ఎంపీడీవో రమణయ్య, అధికారులు ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామాలు ఇల్లులు కాలనీలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి శ్రీదేవి, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ రావు, కొత్తవలస మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి శైలజ, సానిటరీ సూపర్వైజర్ ప్రసాద్ మరియు వివిధ హోదాలో ఉన్న అధికారులు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

# ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పేదలందరికీ ఇళ్లు

## అర్బన్ 2.0 (పి ఎం ఎవై- యు 2.0)

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం రిపోర్టర్ సెప్టెంబర్ ఇరవై శనివారం

సూళ్లూరుపేట మున్సిపాలిటీ ఆధ్వర్యం లో అంగీకార్ -2025 ప్రచార అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా హౌసింగ్ లబ్ధిదారులకు మరియు ప్రజలకు ఈ పథకం యొక్క ప్రయోజనాలు తెలియజేయడం, పి ఎం సూర్య ఘర్ ముఫ్తీ బిజిలి యోజన ప్రయోజనాలను లబ్ధిదారులకు చేరవేయడం, కొత్తగా నిర్మించబడిన ఇళ్ల గృహప్రవేశాలు నిర్వహించడం తదితర విషయాల పై అవగాహన కల్పించే ఉద్దేశంతో అంగీకార్ -2025 ప్రచారకార్యక్రమాన్ని సూళ్లూరుపేట పట్టణం లో పెద్ద ఎత్తున ఊరెంగిపు నిర్వహించి నినాదాలు చేయడం జరిగినది రెండు నెలల పాటు చెప్పట్టే విధంగా (సెప్టెంబరు మరియు అక్టోబర్ ) కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం జరిగిందని సూళ్లూరుపేట మున్సిపాలిటీ కమిషనర్ గౌరవ కె చిన్నయ్య తెలియజేశారు.అంగీకార అవగాహన..2025.. కార్యక్రమంలో భాగంగా.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గౌరవ సూళ్లూరుపేట పురపాలక సంఘ కమిషనర్ ఆధ్వర్యంలో సూళ్లూరుపేట



పురపాలక సంఘం నందు అంగీకర అవగాహన ర్యాలీ నిర్వహించబడింది ఈ ర్యాలీ పురపాలక సంఘ కార్యాలయం నుండి స్థానిక పాండురంగస్వామి గుడి వరకు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో డి ఆర్ కేశవ్ ఎపి టిడ్కో స్పెషలిస్ట్, పురపాలక సంఘం సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది, శానిటేషన్ వర్కర్స్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఐ జాతీయ మహాసభలకు

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి తొమ్మిది మంది ప్రతినిధులు.

**- కేంద్రపరిధిలోని జిల్లా సమస్యలను తీర్మానంగా ప్రవేశపెడతాం.**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం సింగం

కొత్తగూడెం టౌన్ .ఈ నెల 21 నుంచి 25 వరకు ఐదు రోజులపాటు పంజాబ్ రాష్ట్రంలోని చండీఘర్లో జరగనున్న సిపిఐ జాతీయ మహాసభలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి తొమ్మిది మందికి అవకాశం లబించింది. ఎంపికైన ప్రతినిధులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్ రావు, నరాటి ప్రసాద్, సారెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, దేవరకొండ శంకర్ శనివారం చండీఘర్కు బయలుదేరివెళ్లారు, రాష్ట్ర పార్టీ కోటానుంచి కొత్తగూడెంకు చెందిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రతినిధిగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ రాష్ట్రంలోని కోల్బెల్ట్ ప్రాంతాల్లో ప్రతిపాదనలో వున్న నూతన బొగ్గుగనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అదేవిధంగా మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీపథకం, వన్ ఆఫ్ సెవెంటీ చట్టం అమలు, కార్మిక చట్టాల, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, గ్రామీణ ప్రాతంలో గిరిజన, గిరిజనేత పేదల భూ సమస్యలు, విమానాశ్రయం, జిల్లాలో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు వంటి వాటిపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరుపున తీర్మానం ప్రవేశపెడతామని సాబీర్ పాషా తెలిపారు.

# సుజాతనగర్ లో “స్వచ్ఛత హీ సేవ” కార్యక్రమం

## పర్యటించిన కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం, సుజాతనగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు “స్వచ్ఛత హీ సేవ “కార్యక్రమం గురించి విద్యార్థులతో అవగాహన కల్పించడం జరిగినది. ఇందులో భాగంగా విద్యార్థుల చేత పరిశుభ్రత గురించి ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. విద్యార్థులకు స్వచ్ఛత భారత్ నా కలల భారత్ గురించి ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ జరిపించినారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికను అందించడం జరిగినది. అలాగే కృషి విజ్ఞాన కేంద్రం, జిల్లావ్యాప్తంగా చేపడుతున్న స్వచ్ఛత కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్, డాక్టర్ టి భరత్, విస్తరణ శాస్త్రవేత్త ఎం శరత్, ఉద్యాన శాస్త్రవేత్త బి. శివ, మరియు కెవికె బోధనేత్ర



సిబ్బందులు పాల్గొనడం జరిగినది.

# సీనియర్ అడ్వకేట్ గంగాధర్ ను పరామర్శ

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ టౌన్ కు చెందిన సీనియర్ అడ్వకేట్,కాంగ్రెస్ నాయకులు అయిత గంగాధర్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. చికిత్స అనంతరం పాల్వంచ ఇందిరానగర్ కాలనీలోని గంగాధర్ నివాసానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు శనివారం వెళ్లి పరామర్శించారు. ఆయన అనారోగ్య విషయాన్ని చికిత్స అనంతరం ఆరోగ్యం కుదుటపడిన విషయాలను తెలుసుకున్నారు. గంగాధర్ సంపూర్ణ ఆరోగ్యవంతుడు కావాలని కొత్వాల ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీజడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,వై వెంకటేశ్వర్లు సందు ప్రభాకర్,ఎస్కే చాంద్ పాషా, భూక్య గిరిప్రసాద్,ధర్మసోత్ ఉపేందర్ నాయక్,డిష్ నాగేశ్వరరావు,ఎస్ కే భాష జగన్నాథం అజిత్,చింతలచెరువు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు మహిళా లోకానికి శుభాకాంక్షలు



ఖమ్మం జిల్లా ఎల్లో సింగం

బతుకమ్మ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మహిళా లోకానికి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.సుమారు వెయ్యేళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని,మన ఘనమైన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెబుతున్నదని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.భాద్రపద మాసం అమావాస్య నుంచి (రేపు ఆదివారం) తొమ్మిది రోజుల పాటు మహిళలు ప్రకృతిని, గౌరీదేవిని ఆరాధించే గొప్ప పండుగ బతుకమ్మ అని ఆయన చెప్పారు. స్థానికంగా లభించే తీరొక్క పూలతో మహిళలు బతుకమ్మలను పేర్చి కులాలకు అతీతంగా పిల్లా పాపలతో కలిసి ఆడుతూ పాడుతూ ఆనందోత్సవాల మధ్య జరుపుకునే ఈ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైనదని ఎంపీ రవిచంద్ర వివరించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రతి ఏటా ఆడబిడ్డలకు చీరలను బహుమతిగా ఇవ్వడమే కాక ఈ పండుగను ఘనంగా జరిపించి ప్రపంచవ్యాప్తంగా విశేష ప్రాచుర్యాన్ని తేవడంతో ఆక్స్ ఫర్డ్ డిక్షనరీలో కూడా “బతుకమ్మ”కు చోటు లభించడాన్ని ఎంపీ రవిచంద్ర ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రకృతిని, దైవత్వాన్ని ఆరాధించే ఈ బతుకమ్మ వేడుకలను మహిళలు భక్తి ప్రపత్తులతో జరుపుకోవాలని అభిలషించారు.విద్యా సంస్థలకు సెలవులు రావడం, విస్తారంగా వర్షాలు కురిసి చెరువులు,కుంటలు నీళ్లతో నిండి ఉన్నందున పిల్లలు ఎటువంటి ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఎంపీ రవిచంద్ర ప్రజలకు హితవు పలికారు.ప్రపంచంలోనే అరుదైన ఈ పూల పండుగ సందర్భంగా రాష్ట్ర వాసులతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలు, విదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన తెలంగాణ ఆడబిడ్డలందరికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.గౌరీదేవి కరుణా కటాక్షాలతో తెలంగాణ రాష్ట్రం పాడి పంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు మనసారా ఆకాంక్షించారు.

# 42 వ డివిజన్ లో ఉత్సవ్ కార్యక్రమం కోసం భారీ ర్యాలీ



విజయవాడ ఎల్లో సింగం ,

42 వ డివిజన్ పరిధిలో విజయవాడ ఉత్సవ్ కార్యక్రమం విజయవంతంగా భారీ ర్యాలీ ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లి విజయవాడ వైభవాన్ని ప్రపంచ దేశాల సాటే విధంగా కార్యక్రమం జరుగుతుందని శివాలయం సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించారు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీలోని రామాలయంలో విజయవాడ ఉత్సవ్ కార్యక్రమం విజయవంతం కావాలని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విజయవాడ ఉత్సవ్ కార్యక్రమం విజయవంతంగా భారీ ర్యాలీ ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లి విజయవాడ వైభవాన్ని ప్రపంచ దేశాల సాటే విధంగా కార్యక్రమం జరుగుతుందని శివాలయంవిజయవాడ ఉత్సవ్ కార్యక్రమం విజయవంతంగా భారీ ర్యాలీ ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లి విజయవాడ వైభవాన్ని ప్రపంచ దేశాల సాటే విధంగా కార్యక్రమం జరుగుతుందని శివాలయం సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించారు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీలోని రామాలయంలో విజయవాడ ఉత్సవ్ కార్యక్రమం విజయవంతం కావాలని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏదుపాటి రామయ్య పత్తి నాగేశ్వరరావు నెలకుర్తి వెంకటరావు, పచ్చవ మల్లికార్జున, కేసిన రమేష్ ఆలీ, స్రవంతి,, కాకొల్లు సురేష్, మొవ్వ విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in